నల్లగొండ వార్త







నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 9, సెప్టెంబర్ 2023 16 పేజీలు


## దివ్యాంగుల సంక్షేమానికి పెద్ద పీట



ఉపకరణాలను పంపిణీ చేసిన మంత్రి జగదీష్‌రెడ్డి

9లో...

# యూరియా కొరతతో ఇక్కట్లు

### పెరిగిన డిమాండ్
యూరియాకై బారులు తీరుతున్న రైతులు





ప్రభాతవార్త, సూర్యాపేట : రైతులకు ప్రతి ఏటా ఏదో ఒక ప్రతిబంధకం ఏర్పడుతుంది. వ్యవసాయం భారంగా పరిణమించింది. వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తే తీరా పంట చేతికొచ్చే సమయానికి ఏదో ఒక సమస్య ఉత్పన్నం కావడంతో ప్రతి ఏటా రైతులు నష్టపోతున్నారు. యాసంగిలో పంట చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలు కురవడంతో ధాన్యం తడిచి రైతులు నష్టపోయారు. ఈదురుగాలులకు వరి పైర్లు నేలకొరిగాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉంచిన ధాన్యం కాస్తా అకాల వర్షాలకు తడిచింది. ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం రంగు మారడంతో గిట్టుబాటు ధర లభించక నష్టపోయారు. ప్రతి ఏటా రైతులను సమస్యలు వెంటాడుతుండడంతో ఒక దశలో వ్యవసాయం మానుకోవాలనే ఆలోచనకు రైతులు వస్తున్నారు. ఈ ఏడాది వానాకాలం వరి సాగు అదునులో చేపట్టారు. జూలై చివరి వారంలో వర్షాలు కురవడంతో యుద్ధప్రాతిపదికపై బోర్లు, బావుల కింద వరి సాగు చేశారు.

వివరాలు 2లో..

## వామపక్షాలతో కాంగ్రెస్ పొత్తు ..!

- మునుగోడు సీపీఐ, మిర్యాలగూడ సీపీఐ(ఎం)...!
- పొత్తులపై వామపక్షాలతో కాంగ్రెస్ చర్చలు
- సోనియాగాంధీ వద్దకు కాంగ్రెస్ లిస్ట్
- సీల్డ్ కవర్‌లో తెలంగాణ కాంగ్రెస్ అభ్యర్థుల పేర్లు
- నల్లగొండ జిల్లాలో 6 స్థానాలకు ఒక్కొక్కరు మాత్రమే



భువనగిరి, ప్రభాతవార్త : శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్ త్వరలో వెలువడనున్న నేపథ్యంలో ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అప్రమత్తమయ్యాయి. అదేవిధంగా ఆయా పార్టీలతో విభేధాలు, జంపు జిలానీలు, పొత్తులు, విపత్తులు జరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యూసీ సమావేశం హైద్రాబాద్ నగరంలో జరిగిన నేపథ్యంలో వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ సమక్షంలో బిజేపీ బీఆర్ఎస్ పార్టీల నుండి బయటకు వచ్చిన నాయకులు చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా కేసిఆర్‌ను గద్దె దించడమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ కలిసి వచ్చే పార్టీలతో పొత్తులకు సిద్ధమైంది. వామపక్షపార్టీలైన సీపీయం, సీపీఐ పార్టీలు కేసిఆర్ తమతో పొత్తు పెట్టుకుంటారని ఆశించిన వారికి తీవ్రంగా భంగపరిచారు.

2లో...

## పార్టీ హై కమాండ్‌పై మళ్లీ అలిగిన కాంగ్రెస్ ఎంపి



నల్లగొండటౌన్ ప్రభాతవార్త : నల్లగొండ జిల్లాలో కీలక నేతలుగా ఉన్న కోమటిరెడ్డి బ్రదర్స్ రాజకీయ భవిష్యత్ ఇపుడు అయోమయంలో పడింది. కాంగ్రెస్‌లో ఓ వెలుగు వెలిగిన నేతలు ఇద్దరు ఇపుడు సైలెంట్ అయ్యారా..? భువనగిరి ఎంపిగా ఉన్నటువంటి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరిస్థితి ఏంటి.... ఆయన మళ్లీ పార్టీ హై కమాండ్‌పై అలిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం భువనగిరి ఎంపిగా ఉన్నటువంటి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరిస్థితి సోదరుడి తరహా లోనే సైలెంట్ అయినట్లుగా కనిపిస్తుంది.

2లో...

## దగ్ధమైన ట్రావెల్స్ బస్సు



డ్రైవర్ అప్రమత్తతతో తప్పిన పెను ప్రమాదం.. ప్రయాణీకులు సురక్షితం

2లో..

# యూరియా కొరతతో ఇక్కట్లు

మొదటి పేజీ తరువాయి

వర్షాలకు చెరువులు, బావులు, ప్రాజెక్టులు నిండడంతో పాటు భూగర్భ నీటిమట్టం పెరగడంతో వరి నాట్లు ముమ్మరం చేశారు. ఆగస్టు మాసంలో వర్షాలు కురవకపోవడంతో వేసిన నాట్లు కాస్త ఎండిపోయాయి. భూర్భ నీటి మట్టం తగ్గడంతో రైతులు నష్టపోయారు. చిరు పొట్ట దశకు వచ్చిన వరి పైర్లు ఎండిపోవడంతో రైతులు ఆశలు వదులుకున్నారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 4, 5 తేదీల్లో వర్షాలు కురవడంతో రైతుల్లో ఆశలు చిగురించాయి. గండం గట్టెక్కినట్లు అనుకున్నారు. పంటలకు ఢోకా లేదని భావించారు. ఈ నేపథ్యంలో ఒక్కసారిగా యూరియా కొరత ఏర్పడడంతో రైతులు తిరిగి సమస్యను ఎదుర్కో తప్పడం లేదు. గత నాలుగైదు రోజులుగా యూరియా కోసం రైతులు ఎగబడుతున్నారు. వ్యవసాయశాఖ అధికారులు మాత్రం యూరియా కొరత లేదంటున్నారు. పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా రైతులకు యూరియా అందిస్తున్నారు. సరిపడా అందుబాటులో లేకపోవడంతో బారులు తీరుతున్నారు. కొందరు రైతులు యూరియా దొరకక ఇంటి ముఖం పడుతున్నారు. రెండు, మూడు రోజుల క్రితం వర్షాలు కురవడంతో చిరు పొట్ట దశలో ఉన్న వరి పైర్లకు రైతులు యూరియా చల్లుతారు. ఒక్కసారిగా వర్షాలు ఆగి తిరిగి కురవడంతో వరి పైర్లకు యూరియా అవసరం ఏర్పడింది. పైర్లు పెరగాలన్నా ఆశించిన పంట దిగుబడి రావాలనా ్న ప్రస్తుతం వరి పైర్లకు యూరియా చల్లాలి. ఈ క్రమంలోనే రైతులు యూరియా కోసం ఎగబడుతున్నారు. లైసెన్స్ కలిగిన ఎరువుల దుకాణాల్లో సైతం యూరియా దొరకడం లేదు. ఇదేమిటని రైతులు ప్రశ్నిస్తే తమకు సక్రమంగా సరఫరా లేదని, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా అమ్మకాలు జరిపిస్తున్నారని వారు సమాధానమిస్తున్నారు. సహకార సంఘాల్లో మాత్రం సరిపడా అందుబాటులో లేకపోవడంతో రైతులకు పాలుపోని పరిస్థితి ఏర్పడింది. యూరియా చల్లకపోతే వరి పైర్ల పరిస్థితి ఏమిటా అని ఆందోళన చెందుతున్నారు. రోజు రోజుకు యూరియా డిమాండ్ పెరుగుతుంది. గతంలో లైసెన్స్ కలిగిన ఎరువుల దుకాణదారులు యూరియా అమ్మేవారు. ఈ ఏడాది వర్షాలు లేక సాగర్ ఎడమ కాలువ కింద నిర్దేశించిన ఎకరాల్లో వరి సాగు చేయలేదు. ఈ క్రమంలో ఎరువుల దుకాణదారులు సైతం యూరియాపై అంత దృష్టిసారించలేదు. డిమాండ్ లేనప్పుడు ఎందుకని వారు కూడా పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులను ప్రశ్నించగా యూరియా కొరత లేదని సమాధానమిస్తున్నారని రైతులు అంటున్నారు. వర్షాలకు యూరియా ఎగుమతి, దిగుమతి సమస్య ఉన్నప్పటికీ ఇబ్బందులు లేకుండా సరఫరా చేస్తున్నామని అధికారులు అంటున్నారే తప్ప క్షేత్ర స్థాయిలో పరిస్థితులు మరో రకంగా ఉన్నాయని రైతులు అంటున్నారు. అ ంతే కాకుండా పత్తి పంట సాగు చేసిన రైతులకు సైతం యూరియా అవసరం ఏర్పడింది. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి ఆయకట్టు, ఆయకట్టు లేని గ్రామాల్లో సైతం పత్తి సాగు చేసి రైతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. నాలుగైదు రోజులుగా వర్షాలు కురుస్తున్నప్పటికీ యూరియా కొరత ఏర్పడడంతో పత్తి పంట కూడా దెబ్బతింటుందని రైతులు వాపోతున్నారు. అధికారులు నిర్ణయించిన మేరకు ఈ వానాకాలంలో వరి, పత్తి తదితర పంటలు సాగు చేయలేదు. నీటి వనరులు అందుబాటులో ఉన్న చోట మాత్రమే పంటలు సాగు చేశారు. కొన్ని చోట్ల బీళ్లుగానే ఉంచారు. ఏది ఏమైనప్పటికీ చిరు పొట్ట దశలో ఉన్న వరి, పత్తి పంటలు నష్టపోకుండా ఉ ండేందుకు సరిపడా యూరియా సరఫరా చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటికీ పలుచోట్ల రైతులు ఆందోళన చేస్తున్నారు. అధికారులకు వినతిపత్రాలు అందజేస్తున్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించాలని కోరుతున్నారు.




# వామపక్షాలతో కాంగ్రెస్ పొత్తు ..!

మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలో కేసీఆర్‌కు తన బలం ఏందో చూపించాలని కసిగా ఉన్న వామపక్షాలు కాంగ్రెస్‌తో పొత్తుకు సిద్ధమయ్యాయి. టీపీసీసీ ఎన్నికల కమిటీ సీపీయం, సీపీఐ పార్టీల రాష్ట్ర నాయకత్వం సీట్ల సర్దుబాటుపై రెండు, మూడు రోజుల్లో సమావేశం కానున్నారు. ఒకప్పుడు నల్గొండ జిల్లాలో కమ్యూనిస్టులకు కంచుకోటగా ఉన్న నేపథ్యంలో ప్రస్తుతం మిర్యాలగూడలో సీపీయం, మునుగోడులో సీపీఐ బలంగా ఉన్నాయి. ఈ రెండు స్థానాలకు వామపక్షాలు తమకే ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీని కోరుతున్నట్లు తెలిసింది. పొత్తులో భాగంగా ఆ రెండు స్థానాలను సీపీయం, సీపీఐ పార్టీలకు కేటాయించినట్లయితే కాంగ్రెస్ ఆశావాహులు ఆశలు వదులుకోవాల్సిందే. ఇప్పటికే అన్ని పార్టీలు అభ్యర్థులు ఎంపికపై దృష్టి పెట్టి కసరత్తు చేస్తున్నాయి. అధికార పార్టీ బీఆర్ఎస్ 115 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి ముందంజలో ఉంది. కాంగ్రెస్ పార్టీ ఆశావాహుల నుండి దరఖాస్తులను స్వీకరించి వడపోసి స్క్రీనింగ్ చేసి నియోజకవర్గానికి ఒకరు చొప్పున తాజాగా 30 మంది అభ్యర్థుల జాబితాను సిద్ధం చేసింది. ఆ లిస్టును ఢిల్లీ పార్టీ పెద్దలకు సీల్డ్ కవర్‌లో పంపినట్లు తెలిసింది. సోనియాగాంధీ వద్దకు పంపిన 30 మంది జాబితాలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఆరు నియోజకవర్గాలలో ఒక్కొక్క పేరును పంపినట్లు ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. నాగార్జునసాగర్, నల్లగొండ, సూర్యాపేట, ఆలేరు, కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గం నుండి బీర్ల ఐలయ్య, నల్లగొండ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సూర్యాపేట రామిరెడ్డి దామోదర్‌రెడ్డి, హుజూర్‌నగర్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ పద్మావతిరెడ్డి, నాగార్జునసాగర్ జైవీర్‌రెడ్డిల పేర్లు ఉన్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. మిగతా నియోజకవర్గాలైన భువనగిరి, మునుగోడు, నకిరేకల్, తుంగతుర్తి, దేవరకొండ, మిర్యాలగూడ సెగ్మెంట్‌లలో టిక్కెట్లు పోటీ ఎక్కువగా ఉన్ననేపథ్యంలో పార్టీ రాష్ట్ర నాయకత్వం ఎన్నికల కమిటీ సర్వే జరిపి స్క్రీనింగ్ చేయనున్నది. త్వరలోనే ఢిల్లీకి పంపే రెండవ జాబితాలో ఉమ్మడి జిల్లాలోని మిగతా నియోజవర్గాల పేర్లు ఉంటాయని రాష్ట్ర స్థాయి నాయకులు ఒక్కరు ప్రభాతవార్తకు తెలిపారు.

# పార్టీ హై కమాండ్‌పై మళ్లీ అలిగిన కాంగ్రెస్ ఎంపి

మొదటి పేజీ తరువాయి

గతంలో టిపిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డితో బేధాభిప్రాయాలు రావడంతో బిజెపిలో చేరుతారనే వార్తలు వచ్చాయి. ఈ వార్తలకు బలం చేకూరే విధంగా ఆయన సోదరుడు కాంగ్రెస్‌ని వీడి బిజెపిలో చేరడం, ఓడిపోవడం, తర్వాత ఆ పార్టీ కూడ పక్కన పెట్టడంతో వెనక్కి తెచ్చుకునే ప్రయత్నం చేశారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి. అన్నదమ్ముల రాజకీయ క్రీడను సునిశితంగా గమనిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాజగోపాల్‌రెడ్డి చేరికకు నో చెప్పడంతో ఇపుడు వెంకటరెడ్డికి పదవులు, బాధ్యతలు అప్పగించే విషయంలో మొండిచేయి చూపించింది. దీంతో కోమటిరెడ్డి వెంకటరెడ్డి మళ్లీ కాంగ్రెస్ నేతలపై అలిగినట్లుగా కనిపిస్తోంది. ముఖ్యంగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో వెంకటరెడ్డికి చోటు కల్పించలేదు. అలాగే కేంద్ర ఎన్నికల కమిటీలోను ఆయన్ను చేర్చుకోలేదు. చివరకు రాష్ట్ర స్క్రీనింగ్ కమిటీలో కూడా సభ్యుడిగా తీసుకోకపోవడంతో ఆయన ఫీలైనట్లుగా తెలుస్తోంది. తన స్నేహితుల దగ్గర ఇదే విషయాన్ని చెప్పుకొని బాధపడుతున్నట్లుగా తెలుస్తోంది.



## పక్కన పెట్టినట్లేనా...

ప్రస్తుత రాజకీయాలు పార్టీ ప్రజల అవసరాల కంటే వ్యక్తిగత అవసరాల కోసమే నేతలు ఆయా పార్టీలో కొనసాగుతున్న పరిస్థితి నెలకొంది. అందుకే పార్టీలు కూడా అంతే చాకచక్యంగా నేతలను కంట్రోల్ చేస్తున్నాయి. తెలంగాణ కాంగ్రెస్‌కు చెందిన మాజీ మంత్రి, ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరిస్థితి ప్రస్తుతం ఇదే విధంగా ఉంది. గత ఉప ఎన్నికల సమయంలో హై కమాండ్ ఆయనను స్టార్ క్యాంపెయినర్‌గా నియమిస్తే దానికి న్యాయం చేయలేదనేవిమర్శలు ఉన్నాయి. మునుగోడు ఫలితాల తర్వాత ఆయనకు రాష్ట్ర కాంగ్రెస్‌లో ఢిల్లీ పెద్దల దగ్గర వెయిట్ తగ్గింది. దీంతో ఆయనకు పార్టీకి చెందిన కమిటీలలోను చోటు కల్పించలేదు.

## ఏ కమిటీల్లో చోటివ్వలేదు...

సిడబ్ల్యుసి, సెంట్రల్ ఎలక్షన్ కమిటి, రాష్ట్ర స్క్రీనింగ్ కమిటి వేటిల్లో .. కోమటిరెడ్డి వెంకటరెడ్డిని తీసుకోకపోవడంతో ఆయన అలిగారు. ప్రస్తుతం లోకసభ సభ్యుడిగా ఉన్న నాయకుడికి గుర్తింపు ఇవ్వడం లేదని పార్టీలోకి కొందరు దగ్గర తన అసహనాన్ని, అసంతృప్తిని వెళ్లబుచ్చినట్లుగా తెలుస్తోంది. అయితే అలగాని కాంగ్రెస్‌ను వీడితే ఆయనకు వచ్చే లాభం కంటే నష్టమే ఎక్కువగా ఉంటుందని భావిస్తున్నారట. అందుకే తన మనసులో ఉన్న ఆవేదనను బయటకు చెప్పుకోలేక.. లోలోపల కుమిలిపోతున్నట్లుగా కాంగ్రెస్ వర్గీయులు చెప్పుకుంటున్నారు.

# దగ్ధమైన ట్రావెల్స్ బస్సు

మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



పట్టణంలోని హనుమాన్‌పేట ఫ్లైఓవర్ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్ దగ్ధం కాగా, డ్రైవర్ అప్రమత్తతతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. వేమూరి కావేరి ట్రావెల్స్‌కు చెందిన స్లీపర్‌కోచ్ బస్సు 26మంది ప్రయాణికులతో హైదరాబాద్ నుండి నెల్లూరు వెళ్తుండగా మిర్యాలగూడ పట్టణ శివారులోని హనుమాన్‌పేట ఫ్లైఓవర్ సమీపంలో ఒక్కసారిగా వెనక టైర్ పేలిపోవడంతో మంటలు చెలరేగాయి.అందరూ గాడ నిద్రలో ఉన్నప్పటికీ మంటలను గమనించిన డ్రైవర్ వెంటనే బస్సును నిలిపివేసి ప్రయాణికులను అప్రమత్తం చేసి సురక్షితంగా కిందికి దింపి వేయడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా వారు ఘటనా స్థలానికి చేరుకునేలోపే బస్సు పూర్తిగా దగ్ధమైపోయింది. మంటల పక్కనే ఉల్లిగడ్డల లోడుతో వెళ్తున్న లారీపై పడడంతో లారీ టర్పాలిన్ పట్టాకు మంటలు అంటుకున్నాయి. గమనించిన డ్రైవర్ లారీ టార్పాలిన్ పట్టాను తొలగించడంతో మరో ప్రమాదం తప్పిపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటనపై డ్రైవర్ యాజమాన్యానికి సమాచారం అందజేయడంతో ప్రయాణికులను మరో బస్సులో సురక్షితంగా గమ్యస్థానానికి తరలించారు. డ్రైవర్ అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# బిసిల సింహగర్జనను విజయవంతం చేయాలి



నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

ఇప్పుడు కాక ఇంకెప్పుడు అనే నినాదంతో ఈ నెల 10వ తేదీన నాగర్‌కర్నూలులో జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరుగనున్న బిసిల సింహగర్జనను విజవంతం చేయాలని నార్కట్‌పల్లి బిసి సంక్షేమ సంఘం మండల శాఖ అధ్యక్షుడు ముద్దం నరసింహ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల నరసింహులు పిలుపునిచ్చారు.శుక్రవారం మండల కేంద్రంలో సింహగర్జన గోడపత్రికను వారు ఆవిష్కరించి మాట్లాడారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు పుల్లెంల అచ్చాలు గౌడ్, పుల్లెంల శ్రీనివాస్ గౌడ్, చెన్నారావు సత్తయ్య, ప్రజ్ఞాపురం శ్రీను, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, కొప్పు నాగరాజు, వల్కి శంకర్, పోతెపాక స్వామి, మట్టిపెల్లి శ్రీను, సురేందర్ గౌడ్, తెలుసూరి నరసింహ, వద్దగోని రామలింగం, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతానికి గుర్రై గేదె మృతి

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



వ్యవసాయ బావి వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వైర్‌కు తగిలి గేదె మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని తిరుమలగిరి గ్రామంలో చోటు చేసుకుంది.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలగిరి గ్రామానికి చెందిన బోడ శ్రీనివాస్ అనే రైతు ఉదయం తన గేదెతో బావి వద్దకు వెళుతుండగా అక్కడే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ తీగ తగిలి గేదె అక్కడిక్కడే మృతి చెందింది.దాదావు 1.2 లక్షల విలువ చేసే గేదె మృతి చెందడంతో రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

# బహుమతుల ప్రధానోత్సవం

*హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 8:*

కృష్ణాష్టమి సందర్భంగా గురువారం రాత్రి హాలియాలోని రామాలయంలో యాదవ సంఘం అధ్వర్యంలో నిర్వహించిన వెలిబిటి షో, సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన వారికి ఎమ్మెల్యే నోముల భగత్ బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా వెలిబిటి షోలో మొదటి బహుమతి బొడ్డుపల్లి ధనుష్, రెండవ బహుమతి ఎమ్.గౌరి, మూడవ బహుమతి శ్రీమాన్‌దైవిక్, నాల్గవ బహుమతి షర్మిక్, ఐదవ బహుమతి ఐశ్వర్యయువరాజ్, కన్సోలేషన్ బహుమతి కొండేటి యోక్షిత్‌లు, సాంస్కృతిక కార్యక్రమంలో మొదటి బహుమతి కృష్ణవేణి పాఠశాల హాలియా, రెండవ బహుమతి ఎమ్‌పీపీఎస్ చిలకాపురం, మూడవ బహుమతి ది హాలియా పబ్లిక్ స్కూల్ హాలియా, నాల్గవ బహుమతి లక్ష్య స్కూల్ హాలియా, ఐదవ బహుమతి భారతీయ స్కూల్ , కొట్టికొట్టే కార్యక్రమంలో భూతరాజు సతీష్‌లు గెలుపొందారు. గెలుపొందిన వారికి ఎమ్మెల్యే భగత్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, యాదవ సంఘం నాయకులు కడారి అంజయ్యయాదవ్, కొంపల్లి శ్రీనివాస్‌యాదవ్, జవ్వాజి వెంకటేశ్వర్లు, మన్నెం రంజిత్‌యాదవ్, కూరాకుల అంతయ్య, గౌని రాజారమేష్‌యాదవ్, గౌని సుధారాణి, నల్లబోతు వెంకటయ్య, చింతల వెంకటేశ్వర్లు, నడ్డి బాలరాజు, మన్నెం వెంకటేశ్వర్లు, వజ్జ ధనుంజయ్,





మనాది రవీందర్, కట్టెబోయిన సదులు, కట్టెబోయిన అనిల్‌కుమార్, చిలకల కాశయ్య, బూడిద గోవింద్, కిలారి కృష్ణయ్య, పంగా లక్ష్మణ్, సింగం ప్రవీణ్, చేగొండి కృష్ణ, పగడాల సైదులు, పిల్లి అభినయ్, పిల్లి వెంకట్, బుర్రి సందీప్, నడ్డి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ తెలంగాణలో ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్‌కు లేదు:

## టీడీపీ జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 8:*

సాగునీటి ప్రాజెక్టులపై ఉత్తర తెలంగాణ మీద తల్లి ప్రేమ, దక్షిణ తెలంగాణ మీద సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్షిణ తెలంగాణలో ఓటు అడిగే హక్కు లేదని తెలుగుదేశం పార్టీ నల్లగొండ పార్లమెంట్ అధ్యక్షులు కసిరెడ్డి శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హాలియాలో సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మువ్వా అరుణ్‌కుమార్ అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో కేసీఆర్ నెల్లికల్లు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును కుర్చీ వేసుకొని పూర్తి చేస్తానని, ఇప్పటికి రెండు సంవత్సరాలు పూర్తి అయిన చేయలేదని కేసీఆర్‌కు కుర్చీ దొరక్కపోతే తెలుగుదేశం పార్టీ కుర్చీ వేస్తుందని ఎద్దేవ చేశారు. ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే పూర్తి చేయాలని, రాష్ట్రంలో కుటుంబ పాలన సాగుతుందని, తమ కుటుంబానికి తప్ప రాష్ట్రానికి చేసింది ఏమీలేదన్నారు. టీడీపీ హాయంలోనే సాగునీరు, తాగునీరు, సామాజిక



న్యాయం, అన్ని అభివృద్ధి చెందాయన్నారు. సాగర్ ఆయకట్టులో రైతుల పొలాలు ఎండిపోయి ఇబ్బందులు పడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో నల్లగొండలోని అన్ని నియోజకవర్గాల్లో టీడీపీ పోటీ చేస్తుందని ప్రజలు గెలిపించా లని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మందా తిరుపతయ్య, సైదులు, కంచర్ల వెంకన్న, నర్ర పాపయ్య, నాగ వర్ధన్, పెదనారాయణ, తులసిరాం, పాపతిన్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ అయిన రైతులంతా రెన్యూవల్ చేసుకోవాలి

## ...పిఏసిఎస్ చైర్మన్ చిన్నబాలయ్య

*చందంపేట,8సెప్టెంబర్,ప్రభాతవార్త:*

చందంపేట ఉమ్మడి మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం తిమ్మాపురం సొసైటీలో రుణమాఫీ అయిన రైతు లందరూ రెన్యూవల్ చేయించుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ ముక్కామల్ల చిన్న బాలయ్య అన్నారు. శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ తిమ్మాపురం సొసైటీలో 112మందికి 60లక్షల పైచిలుకు రైతులకు రుణమాఫీ జరిగిందని తెలిపారు. రుణమాఫీ అయిన రైతులు పట్టాదారు పాస్‌బుక్, పహాని ఆర్ఓఆర్, ఈసి ఆధార్‌కార్డు సంబంధిత ఖాతాదారు పాస్ పుస్తకం తీసుకువచ్చి సొసైటీలో బ్యాంక్ కార్యదర్శిని కలిసి రుణమాఫీ



ధ్రువపత్రాలను తీసుకోవాలని రైతులకు సూచించారు. మిగతా డబ్బులను రెన్యూవల్ చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకోసం రైతుబంధు, రైతుబీమా వంటి అనేక సంక్షేమ పథకాలు ఏర్పాటుచేయడం జరి గిందని ,రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సంకెపల్లి వీరారెడ్డి, డైరెక్టర్లు గడ్డం వెంకటయ్య, బుజ్జి సాయిలమ్మ, కొండ్ర శ్రీశైలం, చంద్రమౌళి, గడ్డం రమేష్, సత్యనారాయణ రెడ్డి, బద్రు లింగమ్మ, కాలియా, ముఖ్య కార్యనిర్వహణ అధికారి చింతకుంట్ల రాజు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ వేడుకలను నిర్వహించాలి

*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త*

కెతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించేలా పార్టీ శ్రేణులు ముందుకు సాగాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు పిలుపునిచ్చారు. నారాయణపురంలో సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించే వార్షికోత్సవ వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టి నిర్వహించాలన్నారు. తెలంగాణ ఏర్పడక ముందు ప్రభుత్వమే అధికారికంగా వేడుకలను నిర్వహించాలని కేసీఆర్ కోరి నేడు ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత సిఎం కేసీఆర్ ఇచ్చిన మాటను విస్మరించారన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు బచ్చనగోని గాలయ్య, కె.శ్రీనివాస్, దుబ్బాక భాస్కర్, చిలివేరు



అంజయ్య, కలకొండ సంజీవ, ఎల్లంకి మహేష్, సుర్వి నర్సింహా, వీరమల్ల యాదయ్య, పొట్ట సత్యం, కందుల లింగమ్మ, మంచాల జంగయ్య తదితరులున్నారు.

# మార్కండేయ దేవస్థానానికి డమరుకం బహుకరణ

*చౌటుప్పల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవస్థానంకు జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి గోశిక బాలక్రిష్ణ సమకూర్చిన డమరుక వాయిద్యాన్ని శుక్రవారం ఆలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆలయానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గోశిక నర్సింహ, ప్రధాన కార్యదర్శి గోశిక బావనారుషి, నోముల రఘునాద్, పాపని రామకృష్ణ, గుర్రం యాదగిరి, గోశిక చంద్రయ్య, ప్రమీల, ఆలయ పురోహితులు గంజి నర్సింహులు తదితరులున్నారు.

# పోచమ్మ తల్లి పండుగల్లో పాల్గొన్న రైతు బంధు మండల కో-ఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి



*బీబీనగర్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం మగ్దుంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించి శుక్రవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి పండుగ మహోత్సవాలకు మండల రైతు బంధు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచు పిప్పల లక్ష్మీ లక్ష్మీ నారాయణ ఘనంగా సత్క రించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కొంతం లింగయ్య గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ కొలను దేవేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, గొల్లగూడెం సర్పంచు గుండెబోయిన రమేష్, ఎర్రబెల్లితండా మాజీ ఉప సర్పంచు నరేందర్, మండల నాయకులు భాస్కర్, ఒగ్గు పాండు, శెట్టి నరేష్, గోరుకంటి అనసూయ, నరసింహా, సిలువేరు కిషన్, ఆకుల వాణి వెంకటేశం, ఎరసాని వెంకట నరసింహా, మట్ట గోపికృష్ణ, పాదం శ్రీరాములు, శ్రీనివాస్, బాల నర్సింహా, సుంచు అశోక్, రాచమల్ల రమేష్, పేదవతి గణేష్, శెట్టి మల్లేశం, క్యాసాని వెంకటేశం, మట్ట కిరణ్‌కుమార్, పాదం శ్రీశైలం, రాములు, పాండు తదితరులున్నారు.


**PUBLIC NOTICE**

Under the instructions of my client Ramidi Srinivas Reddy, S/o. Late. R. Narayana Reddy, Age: 46 years, Occ: Business, R/o. H.No.8-30, R.M.R. Nagar Colony, Almasguda, Saroornagar Mandal, R.R.District-500058, the general public are hereby informed that, my client is the absolute owner and possessor of agricultural land in Sy.No.252/U admeasuring Ac.1-21gts and in Sy.No.252/EE admeasuring Ac.1-21 gts totally admeasuring Ac.03-02 gts situated at Tungapati Gouraram Village, Nampally Mandal, Nalgonda District which is commonly bounded by North: Donka, South: land of Gajjala Goverdan, East: land of Begari Bheemaiah, West: Road and on 05-09-2023 my client went to Mandal office to obtain Pahani Pathricks and relevant documents and my client realized on 08/09/2023 that he lost registered link documents bearing document No.1588/2006 dated 25/02/2006 and 3076/2006 dated 20/04/2006 of the above said property. The general public hereby requested that if the above said registered link documents of Sub-Registrar, Devarakonda if traced out to anybody or anyone kindly hand over the same to the under-signed immediately.

Sd/- M/S. K.VISHNU VARDHAN REDDY, NP. RADHAKRISHNA REDDY
Advocates
O/o.11-14-394/71B, VAASTHU COLONY, L.B. NAGAR, R.R.DISTRICT-500074
PH: 9849527777, 8897041447

# సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

మునగాల, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మునగాల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా వ్యవసాయ గోదా ం శంఖుస్థాపనలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వాల హయాంలో సహకార సంఘాలు నిర్వీర్యమయ్యాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సహకార సంఘాలను చైతన్యపరచి అనేక రకాలుగా అభివృద్ది చేశామన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలతో పాటు ఎరువులు, పురుగుల మందులు అందజేయడమే కాకుండా రైతులు తమ పంటలను నిల్వ చేసుకునేందుకు సహకార సంఘాల ఆధ్వర్య ంలో పెద్ద ఎత్తున లక్షల రూపాయలు బడ్జెట్ కేటాయిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కృషితో నేడు సహకార సంఘాలు రైతులకు అండగా నిలుస్తున్నాయన్నారు. సహకార సంఘాలను వాణిజ్యపరంగా కూడా అభివృద్ది చేస్తూ తెలంగాణ రాష్ట్రం దేశ ంలో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రైతులు సహకార సంఘాల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను ఘనంగా సనా ్మనించారు. ఈ కార్యక్రమంలో రైతు



సమన్వయ సమితి అధ ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్, సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, కొండా సైదయ్య, తొగరు సీతారామలు, ఎలకా నరేందర్‌రెడ్డి, గన్నా నర్సింహరావు, లింగారెడ్డి, వీరమ్మ, కోలా ఉపేందర్, సత్యనారాయణరెడ్డి, చెన్నారెడ్డి, అధికారులు, టిఆర్ఎస్ నాయుకలు, కార్యకర్తలు, పాలకవర్గ సభ్యులు, అభిమానులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమానికి పాటుపడాలి

నడిగూడెం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను శుక్రవారం నల్లగొండ రీజియన్ కోఆర్డినేటర్(ఆర్‌సీవో) హెచ్. అరుణకుమారి తనిఖీ చేశారు. డైనింగ్ హాల్, డార్మిటరీ, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. శుభ్రతను పాటించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించి మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. టీమ్ వర్క్ చేసి విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. టీచింగ్ డైరీలు, లెసన్ ప్లాన్స్‌లు అప్‌డేట్ ఉండాలన్నారు. మైక్రో షెడ్యూల్‌ను అమలు పరచాలన్నారు. తరగతి గదుల్లో టిఎల్ఎంను ఉపయోగించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలన్నారు. విద్యాభోదనలో సులభ పద్ధతులను అనుసరించాలన్నారు. కాంట్రాక్టు లెక్చరర్స్ సర్వీస్ క్రమబద్దీకరణ జరగడం పట్ల ఆర్‌సీవో వారిని అభినందించారు. క్రమబద్దీకరణ విషయంలో ప్రత్యేక చొరవ చూపిన ఉపాధ్యాయురాలు శెట్టి రజినిని ఆర్‌సీవో పట్టు శాలువాతో సన్మానించారు. ఐక్యతతో పనిచేస్తే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చాన్నారు. ఐక్యంగా పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి పాటుపడాలన్నారు. ఆర్‌సీవో అరుణ కుమారిని కూడా రెగ్యులర్ అయిన ఉపాధ్యాయులు పట్టు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్స్ ఎం. వసంత, ఎ. రేణుక, ఉపాధ్యాయులు ఎ. వెంకటేశ్వర్లు, రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## దోమల నివారణ మందు పిచికారీ

నడిగూడెం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



మండల కే ంద్రమైన నడిగూడెంలో దోమల బెడద తీవ్ర మవడంతో శుక్రవారం గ్రామ పంచాయితీ సిబ్బంది గ్రామ వీధుల్లో దోమల నివారణ మందులను పిచికారీ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపధ్యంలో నీరు నిల ్వ ఉండ కుండా చర్యలు తీసుకున్నారు. మురుగు కాలువల్లో, రహ దారులపై బ్లీచింగ్ పౌడర్ చల్లారు. సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్ ప్రత్యేక చొరవ చూపి దోమల నివారణ మందు పిచికారీ చేయించడంతో పాటు వీధులను శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.

## తాడ్వాయికి నిలిచిన రాకపోకలు

మునగాల, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



మండల పరిధిలోని తాడ్వాయి గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. గత రెండు, మూడు రోజులుగా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా తాడ్వాయి గురప్ప వాగు అలుగు పోస్తుంది. వాగు బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్న కారణంగా తాత్కాలికంగా రోడ్డు నిర్మాణం కోతకు గురై రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. అధికారులు త్వరగా స్పందించి మరమ్మత్తు పనులు చేయాలని బీసీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి కోలా ఆంజనేయులు కోరుతున్నారు.

## తెలంగాణ మాండలిక భాషా దినోత్సవం

మునగాల, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం తెలంగాణ మాండలికా భాషా దినోత్స వాన్ని శుక్రవారం ఘనంగా నిర ్వహించారు. ఈ సంద ర్భంగా పాఠశాలలో ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ దేవరాయల కవి పండితుల సమ్మేళన కార్యక్రమం భువన విజయం నిర్వ హించారు. ఈ సందర్భంగా తెలుగు భాష సాహిత్యం, ప్రాశస్త్యం, ప్రాధా న్యత, విశేషాలను గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

కోదాడ టౌన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్క రించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు సోమపంగు రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం పట్ట ణం లోని సిడిపివో కార్యాలయంలో అంగన్‌వాడీ సమ్మె నోటీస్ అధికారికి అందించి మాట్లా డారు. రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్‌వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నారని వీరంతా బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువగా ఉన్నారని తెలిపారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ద సౌకర్యాలు లేవని, రాష్ట్ర ప్రభుత్వం నేటికీ కల్పించలేదన్నారు. ఇప్పటికైనా అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేని పక్షంలో సెప్టెంబర్ 11 నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నామని జేఏసి తరపున తెలియజేశారు. వారి వెంట నాయకులు, కార్యకర్ ్తలు పాల్గొన్నారు.




## బదిలీలు చేపట్టాలని ప్ల కార్డులతో నిరసన

నడిగూడెం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దీర్ఘకాలంగా ఒకే చోట పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్ల బదిలీలను వెంటనే చేపట్టాలని కోరుతూ శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో లెక ్చరర్లు ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఏళ్ల తరబడి ఒకే చోట పనిచేస్తున్న వారు కోరుకున్న చోటుకు వెళ్లలేకపోతున్నారన్నారు. వెంటనే బదిలీలు చేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ పిచ్చిరెడ్డి, లెక్చరర్లు శ్రీధర్, కృష్ణ, వెంకటేశ్వరరావు, ఈశ్వర్, వీరన్న, కొల్లు శ్రీనివాస్, రజిత, మదార్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ కేవైసీ చేయించుకోవాలి

నడిగూడెం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

మండలంలోని చెన్నకేశవాపురం గ్రామంలో శుక్రవారం ఆయుష్మాన్ భారత్ కింద లబ్ది పొ ందేందుకు ఈ కేవైసీ చేయించుకునేందుకు ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరం ఈ నెల 30 వరకు మాత్రమే నిర్వహించనున్నట్లు కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకులు మేకల నాగరాజు తెలిపారు. అర్హులైన రేషన్, ఆధార్ కార్డులు, మొబైల్ నెంబర్ నమోదు చేయించుకుని ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు. ఈ పథకం కింద ప్రైవేట్, కార్పోరేట్ ఆసుపత్రుల్లో 16 రకాల జబ్బులకు ఉచితంగా వైద్యం పొ ందవచ్చన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ అవినీతిని అంతమొందించాలి

కోదాడ రూరల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత ్వ అవినీతిని అంతమొందించాలని, కాంగ్రెస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో పార్టీ కార్యాలయంలో 19, 27 వార్డుల సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతిని, కుటుంబ పాలనను తెలియజేయాలని కోరారు. మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణను అప్పుల కూపంగా మార్చాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతకు ంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ పార సీతయ్య, వంటిపులి వెంకటేష్, బషీర్, కందుల కోటేశ్వరరావు, యాదగిరి, కోటిరెడ్డి, షాబుద్దీన్, గట్ల గౌతమ్, గురుమూర్తి, బాగ్దాద్, పాలూరి సత్యనారాయణ, చామర్తి బ్రహ్మం, ఆలీ, బాజాన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంఘం నూతన కమిటి ఎన్నిక

చండూరు,8సెప్టెంబర్,ప్రభాతవార్త:



చండూరు మండలం పుల్లెంల గ్రామ కమిటిని అధికారుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బోయపల్లి శంకరయ్యగౌడ్, ఉపాధ్యక్షులుగా గండు కేశవులు గౌడ్,కార్యదర్శులుగా పాలకూరి దయానంద్ గౌడ్, బొడ్డు హరికృష్ణగౌడ్, డైరెక్టర్లుగా నకిరేకంటి లింగస్వామిగౌడ్, పాలకూరి భిక్షమయ్యగౌడ్, పాలకూరి సైదులుగౌడ్, బోయపల్లి శంకరయ్య గౌడ్, బోయపల్లి నర్సింహగౌడ్లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శంకరయ్యగౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గీత కార్మిక సొసైటీ అధికారి దశరథ, గీత కార్మికులు పాల్గొన్నారు.

## విద్యుత్ పోరాట అమరవీరులకు ఘన నివాళులు

చిట్యాల, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

మండల కేంద్రంలో సీపీఎం, రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో విద్యుత్ పోరాట అమరజీవి కామ్రేడ్ సత్తెనపల్లి రామకృష్ణ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నగేష్, అవిశెట్టి శంకరయ్యలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన విద్యుత్ పోరాటం సందర్భంగా పోలీసుల కాల్పుల్లో తీవ్రంగా గాయపడి మరణించిన రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ల బలిదానం 20 ఏళ్ల పాటు కరెంట్ చార్జీలు పెంచకుండా చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రుద్రారపు పెద్దులు, జిల్లా నాయకులు అక్కెనపల్లి నాగయ్య, సిపిఎం మండల నాయకులు శీలా రాజయ్య, గుడిసె లక్ష్మీనారాయణ, బిఎస్పీ మండల అధ్యక్షుడు గ్యార శేఖర్, గాదె లక్ష్మి, సురేష్, చారి తదితరులు పాల్గొన్నారు.

## సుంకిశాల ప్రాజెక్టు పంప్ హౌస్‌లో ప్రమాదం

### ఒకరు మృతి ఐదుగురికి గాయాలు

పెద్దవూర, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



మండల పరిధిలో కృష్ణానది సమీపంలో ప్రభుత్వం చేపట్టిన సుంకిశాల ప్రాజెక్టు పనుల్లో శుక్రవారం ప్రమాదం చోటుచేసుకుంది. ఈమేరకు ఎస్ఐ అజ్మీర రమేష్ అందించిన వివరాల ప్రకారం జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన కూలీలు రోజు చేసే పనుల్లో భాగంగా శుక్రవారం పంప్‌హౌస్ పనుల్లో నిమగ్నమై ఉండగా ఒక్కసారిగా పైనుండి రాత్రి పెల్లులు కూలీల మీదపడడంతో బికాస్ కర్మకర్ (20) మృతిచెందారు. గాయపడిన అజయ్ ఠాకూర్, రబి ముడి, రాహుల్ కుమార్,కార్తీక్ మాలిక్, గత్తు మాలిక్‌లను చికిత్స నిమిత్తం కమలనెహ్రూ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్సకోసం సాగర్ నుండి హైదరాబాద్ ఆస్పత్రికి తరలించినట్లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

## నూతన కమిటి ఎన్నిక

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ ప్రాధమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘంను కొత్తగా ఎన్నుకున్నారు.సంఘం అధ్యక్షునిగా తరాల గణేష్ యాదవ్, ఉపాధ్యక్షులు జాల సత్యనారాయణ యాదవ్, శిరబోయిన అశోక్ యాదవ్, డైరెక్టర్లుగా కంబాలపల్లి సంపత్ కుమార్ యాదవ్, కేసాని మల్లేష్ యాదవ్, చీమల భాగ్యమ్మ యాదవ్, తరాల గోపమ్మ యాదవ్‌లను ఎన్నుకున్నారు.



## IIన మండలస్థాయిలో క్రీడా పోటీలు

కట్టంగూర్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

కట్టంగూరు మండలంలోని అన్ని హైస్కూల్,కేజీబీవీ,గురుకులాలు ఆశ్రమ పాఠశాల, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఈనెల 11వ తేదీన మండలస్థాయి క్రీడల ఎంపిక కార్యక్రమం జడ్పిహెచ్ఎస్ కట్టంగూరు పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి మేక నాగయ్య ఒక ప్రకటనలో తెలిపారు.అన్నిపాఠశాలల హైస్కూల్ బాలబాలికలు అండర్-14విభాగంలో పాల్గొను విద్యార్థులు 1-1-2010 తర్వాత పుట్టిన వారు అర్హులని,అండర్-17విభాగంలో 1-1-2007 తర్వాత పుట్టిన వారు అర్హులన్నారు. కావున ప్రతి పాఠశాల నుండి పాల్గొనే విద్యార్థులు తమ ప్రధానో పాధ్యాయుల నుండి పుట్టిన తేదీ ధ్రువీకరణ స్టడీ సర్టిఫికెట్ ప్రధానోపాధ్యాయుల సంతకంతో తీసుకొని రావలసిందిగా కోరారు. భోజన సౌకర్యం కొరకు, ఇతర వివరాల కొరకు కట్టంగూరు మండల పిడి విజయ్‌కుమార్‌ను సంప్రదించాలన్నారు.

## ముత్యాలు మృతికి మాజీ ఎమ్మెల్యే వేముల నివాళి

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఎలికట్టె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ తండ్రి ముత్యాలు గత నెల 29వ తేదీన మృతి చెందాడు. శుక్రవారం మృతుడి నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన ఏకాదశదినకర్మకు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం హాజరై ముత్యాలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని కుమారుడు లక్ష్మీనర్సింహను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆవుల యాదయ్య, మాజీ ఎంపిటిసి ఎద్దులపూరి కృష్ణ, పోలగోని సత్తయ్య, మండల రైతు సమన్వయ సమితి చైర్మన్ అద్దెల లింగారెడ్డి, వె ంబావి సర్పంచ్ అద్దెల నర్సిరెడ్డి, నాయుకులు కొండకింది వెంకటరెడ్డి, దోటి వెంకన్న, బెల్లం ప్రవీణ్, లక్ష్మయ్య, నాగార్జున యాదగిరి, కొండ ఎల్లయ్య, శ్రీనివాస్, రాము, కృష్ణారెడ్డి, శివసాయి, ముసలయ్య, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నవగ్రహాల వార్షికోత్సవ హోమం

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో నవగ్రహ స్థాపన వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ఆవరణలో హోమములు మరియు ప్రత్యేక పూజార్చనలను అర్చకులు గుండెపూడి జానకి రామశర్మ ఆధ్వర్యంలో నవగ్రహ విగ్రహ దాతలు పసునూరి దయాకర్ వాసవి దంపతులు నిర్వహించారు.కార్యక్రమంలో పసునూరి శ్రీనివాస్ వరలక్ష్మి మరియు భక్తులు పాల్గొన్నారు.



## గోపరాజుపల్లిలో పోషక వారోత్సవాలు

వలిగొండ, ప్రభాతవార్త :



మండలంలోని గోపరాజుపల్లి గ్రామంలో పోషక వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఐసీడీఎస్ వెలువర్తి సెక్టార్ సూపర్‌వైజర్ వాణిశ్రీ పాల్గొని మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరూ పౌష్టికాహారంలో భాగంగా ఆకుకూరలు, తృణధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలని పరిశుభ్రత పాటించాలని పిల్లల క్షేమమే తల్లుల క్షేమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు సలిగంజి మణెమ్మ, ఆర్.మంజుల, సునీత, ఏఎన్ఎం జే.వినోద, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ, గ్రామ ఉపసర్పంచ్ ఏనుగుల ఐలయ్య, వార్డుమెంబర్ చిల్లరస్వామి, ఆశాకార్యకర్తలు నీలం నీరజ, బోడ కవిత, గుంటోజు రామలీల, అంగన్‌వాడీ సీ.హెచ్.దేవేంద్ర, గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :



భూధాన్‌పోచంపల్లి మున్సిపల్ పరిధి 10వ వార్డు చెక్క రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న భువనగిరి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పంజాలా రామాంజనేయులు రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. రాములు కుటుంబానికి అన్ని వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

## గుండెపోటుతో సీనియర్ న్యాయవాది వాసుదేవరావు మృతి

భువనగిరి ప్రభాతవార్త:




బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ న్యాయవాది అక్కనపల్లి వాసుదేవరావు హఠాత్తుగా గుండెపోటుతో శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలిసిన న్యాయవాదులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. బార్ అధ్యక్షులు నాగారం అంజయ్య అధ్యక్షతన సమావేశమై వాసుదేవరావు మృతి పట్ల సంతాప వ్యక్తం చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు గోరుపల్లి శ్రీనివాస్ రెడ్డి, గజ్జల రవీందర్‌రెడ్డి, కేశవరేఎడ్డి, నక్కల మల్లేష్, బాబురావు, పైళ్ల లింగారెడ్డి, గోదా వెంకన్న, రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాల కృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నోముల భగత్

*గుర్రంపోడ్, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:*

గుర్రంపోడ్ మండలం, పోచంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ వార్డు మెంబర్ జాల కృష్ణయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించడం వలన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ వారి నివాసానికి వెళ్ళి చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఫోరంజిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్ రావు, సంయుక్త కార్యదర్శి పోలె చక్రవర్తి, జిల్లా నాయకుడు పోలేని ముత్యాలు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు దోతి చంద్రమౌళి, సర్పంచ్‌లు చాడ చక్రవర్తి నాగరాజు, నాయక్, కామల్ల నర్సింహ, జక్కల భాస్కర్, కేశని యాదగిరిరెడ్డి, పోలె రామచంద్రం, బద్రి యాదయ్య, మండలి దీపరాములు, చంద్రమౌళి, పద్మ వెంకటేశ్వర్లు, బొమ్ము బాలమల్లయ్య, మర్రి సైదులు, సల్వాజీనగేష్, బాల్‌రెడ్డి, బచ్చుని బోయిన శ్రీను, అయితగోని యాదయ్య, జాల మల్లేష్, ఎంపిటిసీలు గట్టుపల్లి శేఖర్‌రెడ్డి, తరివెంకటయ్య, జాల మల్లేష్, ఎంపిటిసిలు గట్టుపల్లి



శేఖర్‌రెడ్డి, తరి వెంకటయ్య,దాసరి యాదయ్య, మండల రైతు సంఘం అధ్యక్షులు తేలికుంట్ల కుర్మారెడ్డి, మండల సెల్ అధ్యక్షులు బొంగరాల శ్రీను, మండల సోషల్ మీడియాఅధ్యక్షులు మర్ల రమేష్, మండల పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలోకి వలసలు

### ..ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*దేవరకొండ,8సెప్టెంబర్,ప్రభాతవార్త:*

బిఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నారని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిండి మండలం కుందూరు గ్రామానికి చెందిన 30మంది ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి ఆయన గులాబికండువాలు కప్పి తమ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



దేశంలో ఎక్కడా లేనివిదంగా అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్అని అన్నారు.దేశ ప్రజలు కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు.ప్రతి సంక్షేమ పథకాన్ని క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లేందుకు బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రధాన పాత్ర పోషించాలని, పార్టీ శ్రేణులంతా సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఉప్పుగంటి ప్రశాంత్‌రావు,కోఆప్షన్ సభ్యులు జంగీర్,బొడ్డుపల్లి విష్ణు, అంజల్‌రావు, సూరి, సైదులు,కొండల్ ,తదితరులు పాల్గొన్నారు.

# నందికొండలోని అన్ని సమస్యలకు పరిష్కారం

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాదం సంపత్

*నాగార్జునసాగర్, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:*

అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు గాంచిన నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని బిఆర్ఎస్ రాష్ట్ర నాయ కులు సాదం సంపత్ కుమార్ అన్నారు. శుక్రవారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలో నందికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ మందా రఘువీర్ బిన్నీ, బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు కర్ణబ్రహ్మానందరెడ్డితో కలిసి ఒకటి నుండి ఆరు వార్డులను విడివిడిగా వార్డుల వారిగా ఏవార్డుకు ఆవార్డు సమావేశాలను నిర్వహించారు. 1వ వార్డులో నిమ్మల రాములు విగ్రహం నుండి మొదలుకొని విజయ్‌కుమార్ ఇంటి వరకు సిసిరోడ్డు వేయడానికి గాను త్వరలోనే పనులు



ప్రారంభించనున్నట్లు తెలిపారు. 1వవార్డు పరిధిలో మొత్తం డ్రైనేజీ సమస్య, త్రాగునీరు, విద్యుత్ సరఫరా లోపాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసు కుంటామని అన్నారు. మున్సిపాలిటీ 1,5,6 వార్డులలో తిరిగి అక్కడ సమస్యలు అడిగి తెలుసుకొని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బత్తుల సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు మద్దుకూరి రాంబాబు, రాహుల్ యాదవ్, కట్టబోయిన చంద్రయ్య, కండల వెంకటేశ్వర్లు,మధు తదితరులు పాల్గొన్నారు.

# జమీలాపేటలో మేరీ మాటీ-మేర దేశ్

*బీబీనగర్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం జమీలాపేట గ్రఆమంలో బిజెపి మండల కమిటీ ఆద్వర్యంలో శుక్రవారం చేపట్టిన మేరీ మాటీ-మేర దేశ్ కార్యక్రమంలో భాగంగా మట్టి సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి పాల్గొని మాట్లాడుతూ దేశం కోసం అమరులైన వారి స్మారకార్ధం నిర్మిస్తున్న అమృతవాటిక కోసం ప్రతి ఇంటి నుంచి మట్టిన అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు దర్శన్, రాజేందర్, బూత్ అధ్యక్షులు సంగీతం చంద్రమౌళి, మెట్టు వినోద్, నాశబోయిన సాయి, సందీప్, శ్రీశైలం, సత్యనారాయణ, రాజు, శివ, ప్రకాష్, విజయ్, పవన్, కృష్ణ తదితరులున్నారు.

# నిహారికకు ఆర్థిక సహాయం అందించిన నినన్ దాసరి

*నాగార్జునసాగర్, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ హిల్ కాలనీలో గత నెల ఆగస్టు 16వ తేదిన పిచ్చికుక్క దాడిచేసిన ఘటనలో చిన్నారి నిహారికకు తీవ్ర గాయాలై విషమంగా మారింది.చిన్నారి నిహారికను పిచ్చికుక్కలు కొంత దూరం వరకు ఈడ్చుకుంటూ వెళ్ళి శరీరంలో అనేక చోట్ల గాయపరచడంతో విషం తలకెక్కి చిన్నారి నిహారిక కోమాలోకి వెళ్ళినట్లుకుటుంబ సభ్యులు తెలిపారు. ఈవిషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న నినన్ దారసి చిన్నారి విషయంలో చెలించిపోయి నల్లగొండ పట్టణంలోని నాగం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న నిహారికను వారి కుటుంబాన్ని పరామర్శించి మానవతా దృక్పథంతో తనవంతు సహాయంగా రూ.15వేలు నగదును ఆర్థిక సహాయంగా అందించి వారి కుటుంబానికి ధైర్యాన్ని అందజేశారు.



## నల్లగొండ వార్త

# రాజస్థాన్ వారి ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు

*ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:*



కృష్ణాష్టమి పురస్కరించుకొని నల్లగొండ పట్టణంలోని రాజస్థాన్ వారి ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీకృష్ణుని సంకీర్తనలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించామని, అనంతరం శుక్రవారం పట్టణంలో శ్రీకృష్ణుని నిమజ్జన శోభయాత్ర పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకృష్ణుని జన్మాష్టమి సందర్భంగా తాము ఎంతో భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణునికి పూజలు నిర్వహించడం జరిగిందని ప్రతి సంవత్సరం తమ రాజస్థాన్ కుటుంబ సభ్యులందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాలు జరుపుకుంటామని తెలిపారు. శ్రీకృష్ణుని ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో దేవా శ్రీరాము ఇలాలాల్, శతన్ సింగ్, విక్రమ్‌సింగ్, చంప తదితరులు పాల్గొన్నారు.

# బిసి సింహా గర్జనను జయప్రదం చేయండి

*చౌటుప్పల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త*



హైద్రాబాద్‌లో ఈ నెల 10న నిర్వహించతలపెట్టిన బిసిల సింహ గర్జన సభ గోడపత్రికలను శుక్రవారం మండల బిసి నాయకులు ఆవిష్కరించారు. అధిక సంఖ్యలో బిసిలు తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి మునుకుంట్ల సత్యనారాయణ, బండిగారి శ్రీధర్, వీరమల్ల కార్తీక్, బొంగు జంగయ్యగౌడ్, ఆదిమూలం శంకర్, ఉప్కాగుల నాగరాజు, నందగిరి శ్యామ్, పసుల యాదయ్య, ముప్పిడి కృష్ణ, చెర్కు సత్యనారాయణ, పస్తం గంగరాములు, వీరమల్ల యాదయ్య, మహేస్, జ్ఞానేశ్వర్, కేతరాజు రాకేష్, రాజు, లింగస్వామి, సైదులు తదితరులున్నారు.

# న్యాయవాధి వాసుదేవరావు మృతి పట్ల సంతాపం

*చౌటుప్పల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త*



సీనియర్ న్యాయవాధి అక్కెనపల్లి వాసుదేవరావు శుక్రవారం గుండెపోటుకు గురై మృతి చెందాడు. ఆయన మృతి పట్ల చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆద్వర్యంతో ఆయన చిత్ర పటానికి పూలమలాలు వేసిన నివాళ్లు అర్పించారు. అసోసియేషన్ అధ్యక్షులు వాకిటి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాపంలో జూనియర్ సివిల్ జడ్జీ వైష్ణవి, ప్రతినిధులు పరమేష్, తాడూరి పరమేస్, బాల్యం వెంకటాచలపతి, శ్రీనివాస్, భిక్షమయ్య, భిక్షపతి, శ్రీనివాస్, రమేస్, మహిపాల్‌రెడ్డి, శేఖర్, స్వాతి, వేణు, సత్తిరెడ్డి, రవీందర్, నర్సింహా, శ్రీకాంత్, ఖయ్యూం తదితరులున్నారు.

# సబ్బండ వర్గాల సంక్షేమమే సర్కార్ ధ్యేయం

## ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

సబ్బండ వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సీఎం కెసిఆర్ చేపడుతున్న అబివృద్ధి సంక్షేమ పథకాలను చూసే బీఆర్ఎస్ పార్టీలోకి స్వచ్ఛందంగా వస్తున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘానికి చెందిన 100 కుటుంబాలు శుక్రవారం ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ గ్రామంలో నూతనముగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి దేవాలయానికి ప్రహరీ గోడ ఫ్లోరింగ్ చేపిస్తామన్నారు. ఇంకా మిగిలి ఉన్న చోట సీసీ రోడ్ డ్రైనేజి నిర్మాణం చేపడుతామన్నారు. ముదిరాజ్ సంఘ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. స్మశాన వాటికను ఏర్పాటు చేస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో సంద్ర నగేష్ ఆధ్వర్యంలో సంద్ర రాంచంద్రు, నరేష్, కొరివి ఆంజనేయులు, మేడరపు ఆంజనేయులు, కొప్పు సతీష్, సంద్ర సైదులు, జిల్లా నాగయ్య, జిల్లా



వెంకన్న ఉన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, రాచకొండ శ్రవణ్, ఎంపీటీసీ ఇమడపాక లక్ష్మి వెంకన్న, గ్రామా శాఖ అధ్యక్షుడు వనం చందర్‌రావు, సిలివేరు ప్రభాకర్, గొనె నర్సింహరావు, దోసపాటి వెంకట్ నారా యణ, జిల్లా జానయ్య, సుదర్శన్, గాదె భవాని, కొమ్ము వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలు మృతికి కాంగ్రెస్ నాయకుల ఘన నివాళి

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎలికట్టె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ తండ్రి ముత్యాలు గత నెల 29వ తేదీన మృతి చెందాడు. శుక్రవారం మృతుడి నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన ఏకా దశదినకర్మకు టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దైద రవీందర్, రాష్ట్ర నాయకులు వేదాసు శ్రీధర్, ఎంపిటిసి గొలనుకొండ దశరథలు వేర్వేరుగా హాజరయ్యారు. అదే విధంగా గురువారం నిర్వహించిన దశదినకర్మకు డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, రాష్ట్ర కార్యదర్శి కొండేటి మల్లయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు పోకల దేవదాసులు హాజరై ముత్యాలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుని కుమారుడు లక్ష్మీనర్సింహను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో నార్కెట్‌పల్లి మండల అధ్యక్షుడు బత్తుల ఊషయ్యగౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజా రమేష్, నియోజకవర్గ యువసేన అధ్యక్షుడు గుండా జలంధర్‌రెడ్డి, డిసిసి నాయకులు సుంకరబోయిన నర్సింహ, చామల శ్రీనివాస్, కరుణాకర్‌రెడ్డి, గార్లపాటి చంద్రశేఖర్, బోళ్ల వెంకట్‌రెడ్డి, గార్లపాటి రవీందర్‌రెడ్డి, మేడిశెట్టి





ఉమాశంకర్, ఎలికట్టె, చిన్నకాపర్తి, తాళ్లవెల్లంల, నేరడ గ్రామశాఖల అధ్యక్షులు నాగార్జున, యాద గిరి, బోయపల్లి వెంకన్నగౌడ్, సైదులు, శిరబోయిన కిష్టయ్య, ఉపసర్పంచ్ సాగర్ల యాద య్య, మాజీ సర్పంచ్ ఉయ్యాల సత్తయ్య, మండల నాయకులు రుద్రారపు శ్రీను, వడ్డే భూపాల్‌రెడ్డి, కట్టంగూరి మల్లేష్, కొండ ఎల్లయ్య, గుడిపాటి రాము, ఎండి ఉమర్, మామిడి ప్రశాంత్, జాన్‌కిషోర్, ఎండి యూసుఫ్, వంటెపాక సతీష్, వినయ్, వెంకటరెడ్డి, యాదగిరిరెడ్డి, గుత్తా సతీష్, జనపాల వెంకన్న, కొండ శ్రీను, అంజయ్య, శివ, తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలి

కట్టంగూర్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను ఈనెల 11-17వరకు అన్ని గ్రామాల్లో జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. భూమికోసం, భుక్తి కోసం, ప్రజల విముక్తి కోసం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడింది కమ్యూనిస్టులన్నారు. సాయుధ స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలిన్నారు. తెలంగాణలో బిజెపి ప్రజల మధ్యల చీలికలు తేవడానికి విమోచన దినాన్ని ముందుకు తీసుకువచ్చి, పాటించాలని గందరగోల పరిస్థితిని సృష్టిస్తున్నాయన్నారు. చరిత్రను వక్రీకరించడానికి బిజెపి ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రజలు బిజెపి విధానాలు తిప్పి కొట్టాలన్నారు. కేంద్రంపెంచిన పెట్రోల్ డీజిల్ నిత్యవసరం ధరలకు వ్యతిరేకంగా ప్రతి గ్రామంలో నిరసన కార్యక్రమం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ఈనెల 16వ తారీకు మండల వ్యాప్తంగా బైక్ ర్యాలీ జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, మండల కమిటీ సభ్యులు చిలుమల రామస్వామి, కక్కిరేణి రామస్వామి, ఊట్కూరి యాదయ్య, జాల రమేష్, గడగోజు రవీంద్రచారి, దుప్పెల్లి నాగయ్య, ఇటికల సురేందర్, మురారి మోహన్ పాల్గొన్నారు.

# అమ్మవారికి సామూహిక క్షీరాభిషేకం

చిట్యాల, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శ్రావణమాస ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. చివరి శుక్రవారం కావడంతో అమ్మవారికి సామూహిక క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి రజిత దంపతులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భకు_లు అమ్మవారికి క్షీరాభిషేకం చేశారు. ఆలయ చైర్మన్ శీలా సత్యనారాయణ, డైరెక్టర్లు గంజి వెంకటేశం, పోకల అచ్చాలు, బుద్ద విమల కృష్ణమూర్తి, సాయిరెడ్డి ప్రతాపరెడ్డి, జిట్ట శేఖర్, వరకాంతం నర్సిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, తేరట్‌పల్లి హనుమంతు, వేలుపల్లి వెంకటేశ్వర్లు, కందిమల్ల రేణుక శిశుపాల్‌రెడ్డి, పొన్నం లక్ష్మయ్యగౌడ్, జిట్టా చంద్రకాంత్, రుద్రవరం పద్మ యాదయ్య, జయారపు రామకృష్ణ, శేపూరి యాదయ్య, కాకులారపు బొర్రారెడ్డి, సంత్ సింగ్, దాసరి నరసింహ, జయారపు శివప్రసాద్, బూర్గు కృష్ణయ్య, రంగా వెంకన్న, శ్రీనివాస్‌గుప్తా, సుదర్శన్, వల్లాల చంద్రయ్య, నర్సింహారెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.



# ఆకాశాన్ని అంటిన నిత్యావసర వస్తువుల ధరలు

కేతేపల్లి, సెప్టెంబర్ 8,ప్రభాతవార్త:



కేతేపల్లి మండల కేంద్రంలో సిపిఐయం పార్టీ మండల కమిటి ఆధ్వర్యంలో పెరుగుతున్నటువంటి నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని తహశీల్దార్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా సిపిఐఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు బొజ్జ చిన్నవెంకులు మాట్లాడుతూ గ్యాస్ పెట్రోల్ కూరగాయలు ఇతర నిత్యావసర వస్తువుల ఎరువుల ధరలు విపరీతంగా పెరిగి సమాన్యుడిపై భారం పడుతుంది. పెరిగిన ధరలతో ప్రజలు సతమతం అవుతున్నారు. పేదల బ్రతుకు దిన దిన గండంగా మారింది. ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైంది. మోడీ పాలనలో సామాన్యుని ఒక పూట భోజనంఖర్చు 67శాతం పైగా పెరిగింది పేదలకు ఇచ్చేటటువంటి సంక్షేమ పథకాలను ఎత్తివేసి కేంద్ర ప్రభుత్వం సంపన్నులకు రాయితీలు ఇస్తూ సామాన్య ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎంపార్టీ మండల కార్యదర్శి చింతపల్లి మారయ్య, కోట లింగయన్య, చెరుకు సత్తయ్య, వెంబడి లింగయ్య, చౌడయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంగా భవాని దేవాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి యత్నం

డిండి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని శివపార్వతుల ముదురాజుల గంగ భవాని దేవాలయంలో బుధవారం రోజు రాత్రి ఆలయ జాలికి వున్న తాళం పగల గొట్టి లోపలికి ప్రవేశించి హుండీలో ఉన్న నగదును ఎత్తుకెళ్లి హుండిని ఆలయం బయట పడేసినట్లు ఆలయం దగ్గర పనిచేస్తున్న జానయ్య అనే వ్యక్తి గురువారం రోజు ఉదయం వెళ్లి చూడగా ఈ సంఘటన జరిగినట్లు గుర్తించి ఆలయ కమిటీ సభ్యులకు తెలియజేయడంతో ఆలయ కమిటీసభ్యులు పోలీస్‌స్టేషన్లో తెలిపారు. సుమారుగా హుండిలో 50వేల నగదు ఉన్నట్లు పిటిషన్ లో కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

# భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

చిట్యాల, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



మున్సిపాలిటీలో నిర్మించతలపెట్టిన గౌడ సంఘం, సుశృత గ్రామీణ వైద్యుల సంఘం భవనాల స్థలాన్ని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పరిశీలించారు. త్వరలో ఎమ్మెల్యే చేతుల మీదుగా భవనాలకు శంఖుస్థాపన నిర్వహిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కమీషనర్ రామ్‌దుర్గారెడ్డి, కోనేటి కృష్ణ, పున్నమి లక్ష్మయ్య, కాసుల బాలరాజు, రాములు, అన్నయ్య, పల్లె లింగయ్య, కోనూరు అంజయ్య, మండల గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

# యాదాద్రి దేవస్థానంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు



పాల్గొన్న ప్రభుత్వ విప్, మున్సిపల్‌చైర్మన్, దేవస్థాన ఈవోలు

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతాలు వైభవోపేతంగా జరిగాయి. ఈ సందర్భంగా దేవస్థాన ఈవో గీతారెడ్డి మాట్లాడుతూ .. దేవాలయంలో శ్రావణమాసంను పురస్కరించుకుని ప్రతి శుక్రవారం అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహిస్తూ వచ్చారని, అదేవిధంగా శుక్రవారం శ్రావణంలో చివరి శుక్రవారం కావడంతో యాదాద్రి దేవస్థానంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కుంకుమార్చనల్లో ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, యాదాద్రి మున్సిపల్ చైర్మన్ సుధాహేమేందర్‌గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు, మహిళా భక్తులు పాల్గొన్నారని అన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ .. మంగళకరమైనటువంటి శ్రావణమాసంలో ప్రతి సంవత్సరం కూడా మహిళలందరూ వరలక్ష్మి వ్రతాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి కుంకుమార్చనలు వ్రతాలు నిర్వహిస్తూ ఉంటారని, ముఖ్యంగా శ్రావణమాసంలో శుక్రవారం రోజు అమ్మవారిని పూజించిన వారి కోరికలు నెరవేరుతాయనే విశ్వాసంతో మహిళలందరూ కూడా శ్రావణమాసంలో వ్రతాలు చేస్తూ ఉంటారని, అందులో భాగంగా యాదాద్రి దేవస్థానంలో వారు నిర్వహిస్తున్నటువంటి సామూహిక వరలక్ష్మి వ్రతాలలో స్థానిక మహిళలందరూ కూడా అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగిందని, అందరికి మంచి జరగాలని కోరుకుంటూ ఇటువంటి కార్యక్రమాలను మరెన్నో జరిపించాలని ఆకాంక్షించారు. సామూహిక వ్రతాలలో పాల్గొన్న వారందరికి శుభాకంక్షలు తెలిపారు.



# రూ.7 వేల కోట్లతో అభివృద్ధి సంక్షేమ పనులు

### మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి




**నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మూడున్నర సంవత్సరాల్లో రూ.7వేల కోట్లతో అభివృద్ధి సంక్షేమ పనులు చేపట్టినట్లు హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి లకుమళ్ళ జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.3,500 కోట్లకుపైగా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించి నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇంకెన్ని నిధులు తీసుకు రావడానికైనా శ్రమిస్తానని తెలిపారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసి పెద్ద ఎత్తున యువతకు ఉపాధి ఉద్యోగ కల్పన కోసం ఇప్పటికైనా క్షేత్రస్థాయి పరిశోధనాత్మకంగా భారీ పరిశ్రమలతో సంప్రదించినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు సానుకూల దృక్పథంతో అందుబాటులో ఉండాలని, పారదర్శకంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. గిరిజన తండాలకు వెళ్లే రోడ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.70 కోట్ల నిధులు మంజూరు చేసిందని, ఇప్పటికే రూ.30 కోట్ల నిధులకు టెండర్లు పూర్తికాగా రోడ్ల పనులు ప్రారంభమయ్యాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి వరసగా 19సార్లు సాగు నీరు విడుదల చేశామని, ఈసారి వర్షాలు లేక డ్యాంలో నీళ్లులేవన్నారు. పేదింటి కలను నిజం చేయడం కోసం గృహలక్ష్మి పథకం కింద నియోజకవర్గంలో మొదటి విడతగా 3 వేల మందికి ఇళ్ల నిర్మించుకోవడానికి విడతల వారీగా రూ.లక్ష చొప్పున రూ.3లక్షలు బ్యాంక్ అకౌంట్లలో జమ చేస్తున్నారు. బిసి బంధు ద్వారా 294 మందికి, మైనార్టీ బంధు ద్వారా ప్రస్తుతానికి రూ.38 మందికి రూ.లక్ష చొప్పున ఎటువంటి పైరవీలు, మధ్యదళారులు లేకుండా పథకాలు నేరుగా లబ్దిదారులకు అందజేస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌దే అన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో ఐటిఐ కళాశాలను తీసుకువచ్చామని, త్వరలో పాలిటెక్నిక్ కళాశాల కూడా మంజూరవుతుందన్నారు. ఇటీవల సూర్యాపేటలో జరిగిన బహిరంగ సభలో సిఎం కెసిఆర్ నేరేడుచర్ల, హుజూర్‌నగర్ మున్సిపాల్టీలకు ఒక్కొక్క మున్సిపాల్టీకి రూ.25 కోట్ల చొప్పున, గ్రామపంచాయితీలకు రూ.10 లక్షల చొప్పున మంజూరు చేశారని, ఆ నిధులతో గ్రామాలు ఇంకా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. రాత్రి పగలు తేడా లేకుండా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నానని అన్నారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మినారాయణ, ఎంపిడివో శంకరయ్య, వివిధ శాఖల అధికారులు, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే భగత్



**గుర్రంపోడ్, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:** గుర్రంపోడ్ మండలం, కొప్పోలు గ్రామంలో ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ రూ.10లక్షలతో సిసిరోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కొప్పోలు గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 150 మంది బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై శుక్రవారం నాగార్జునసాగర్ శాసన సభ్యులు నోముల భగత్ కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారిని గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, మండల సీనియర్ నాయకులు పోలేని ముత్యాలు,మండల ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్ రావు, సంయుక్త కార్యదర్శి పోలె చక్రవర్తి, అధికార ప్రతినిధి సింగంప్రవీణ్‌కుమార్, మాజీఎంపిపి సామల బొజ్జయ్య, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు దోతి చంద్రమౌళి, సర్పంచ్‌లు చాడ చక్రవర్తి నాగరాజు, నాయక్, కామల్ల నర్సింహ, జక్కుల భాస్కర్, కేశని యాదగిరిరెడ్డి, పోలె రామచంద్రం, బద్రి యాదయ్య, మండలి దేవరాములు, చంద్రమౌళి, పద్మ వెంకటేశ్వర్లు, బొమ్ము బాలమల్లయ్య, మద్రి సైదులు, సల్వాజీనగేష్, బాల్‌రెడ్డి, బచ్చనబోయిన శ్రీను, అయితగోని యాదయ్య, జాల మల్లేష్, ఎంపిటిసిలు గట్టుపల్లి శేఖర్‌రెడ్డి, తరివెంకటయ్య, జాల మల్లేష్, ఎంపిటిసిలు గట్టుపల్లి శేఖర్‌రెడ్డి, తరి వెంకటయ్య,దాసరి యాదయ్య, మండల రైతు సంఘం అధ్యక్షులు తేలికుంట్ల కుర్మారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొంగరాల శ్రీను, మండల సోషల్ మీడియాఅధ్యక్షులు మర్ల రమేష్, మండల పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి ఆలయానికి విద్యుత్ ఛార్జీల భారానికి చెక్

### -తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు

### -యాదాద్రి దేవస్థాన ఈవో గీతారెడ్డి




**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** రిలీజియస్ కేటగిరిలో ప్రత్యేక రాయితీ తెలంగాణ ప్రభుత్వం అందించింది. యాదాద్రి ఆలయం విస్తరణ నేపధ్యంలో కరెంట్ బిల్లులు భారీగా పెరిగాయని యాదాద్రి ఆలయ పర్యటనలో భాగంగా సీఎం కేసీఆర్ దృష్టికి ఆలయ ఈవో ఎన్.గీత, విద్యుత్ విభాగం ఈఈ రామారావు తీసుకువెళ్లగా ఈఆర్‌సీ(తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్) ద్వారా దేవాలయానికి విద్యుత్ వినియోగాలలో రాయితీ అందజేశారు. దీని ద్వారా యాదాద్రి ఆలయానికి నెలసరి రూ.15లక్షల బిల్లు భారం తగ్గనుంది. విద్యుత్ బిల్లును తగ్గించినందుకు, ముఖ్యమంత్రి కేసీఆర్‌కి, కృషి చేసిన ఈఆర్‌సీ ప్రతినిధి రంగారావుకి, వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్‌రావుకి, ఆలయ కార్యనిర్వహణధికారి గీతారెడ్డి, ఈఈ రామారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మోత్కూరు తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**మోత్కూరు, ప్రభాతవార్త :** మోత్కూరు తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓటరు నమోదును పరిశీలించారు. ధరణి ఎలా పనిచేస్తుంది. పెండింగ్‌లో ఏమైనా సమస్యలు ఉన్నాయా ఇలాంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని ముష్పట్ల గ్రామంలో గ్రామపంచాయతీ చెందిన డంపింగ్‌యార్డ్‌లో సేంద్రియ ఎరువు తయారు చేస్తున్నారా .. లేదా .. అన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. జీపీఎం మాట్లాడుతూ .. ఎరువు తయారు చేస్తున్నారని, కొంత చెట్లకు వేస్తున్నారని, కొంత అమ్ముకుంటున్నారని తెలిపారు. డంపింగ్‌యార్డ్‌ను సేంద్రియ ఎరువు తయారైన సమర్ధవంతంగా ఉపయోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో మోత్కూరు తహసిల్దార్ రాంప్రసాద్, మండల పంచాయతీ అధికారి ఏపీవో తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయాన్ని పరిశీలించారు. ఆ సమయంలో ఎంపీడీవో మనోహర్‌రెడ్డి సెలవులో ఉన్నారు. సీనియర్ జూనియర్ అసిస్టెంట్లు భువనగిరిలో ఆడిట్లో ఉన్నారు. మండల పంచాయతీ అధికారి ముష్పట్లలో ఉన్నారని తెలుసుకుని ఆయన ముష్పట్లకు వెళ్లారు.

# ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి



**ప్రభాతవార్త, సూర్యాపేట :** జిల్లాలో వచ్చే సార్వత్రిక ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు నియమించిన 17 మంది నోడల్ అధికారులు పక్కా ప్రణాళికతో చేపట్టే కార్యక్రమాలు విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ సిహెచ్. ప్రియాంక సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నోడల్ అధికారులతో ఏర్పాటు చేసిన ఓరియంటేషన్ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎ. వెంకటరెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో భాగంగా వారికి కేటాయించిన అంశాల వారీగా విధివిధనాలు తప్పక పాటించి చేపట్టే కార్యక్రమాలు సమర్ధవంతంగా ఉండాలని సూచించారు. నియోజకవర్గాల వారీగా స్వీప్ కార్యక్రమాలు ఎక్కువ చేపట్టాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ఎన్నికలపై పూర్తి అవగాహన కలిగించేలా శిక్షణ ఇవ్వాలని సూచించారు. వికలాంగులకు లొకేషన్ వారీగా అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్‌డివో కిరణ్‌కుమార్, ఎడిఎ రామారావునాయక్, డిఎస్పీ రవి, డిఎం రాంపతినాయక్, డిప్యూటీ ఎస్‌వో నరేందర్, తహసీల్దార్లు సాయాగౌడ్, అమీన్‌సింగ్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి పెద్ద పీట

## ఉపకరణాలను పంపిణీ చేసిన మంత్రి జగదీష్‌రెడ్డి



**ప్రభాతవార్త, సూర్యాపేట :** దివ్యాంగ విద్యార్థుల పట్ల ప్రభుత్వం మానవీయంగా ఆలోచిస్తుందని, దివ్యాంగుల సంక్షేమానికి పెద్ద పీట వేసిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఉన్నత పాఠశాలలో దివా ్యంగ విద్యార్థులకు శుక్రవారం ఉపకరణాలను పంపిణీ చేసిన అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 372 మంది విద్యార్థులకు 571 ఉపకరణాలను, 100 బస్‌పాస్‌లను . 30 ట్రై సైకిళ్లు, 80 వీల్ చెయిర్స్‌తో పాటు హియరింగ్ మిషన్లు, బ్రెయిలీ కిట్స్, వాకర్ స్టిక్స్ ప ంపిణీ చేశారు. అంగ వైకల్యం వెంటాడుతున్న వారి జీవితాల్లో ప్రభుత ్వం చైతన్యం నింపుతుందన్నారు. వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపి అన్ని రంగాల్లో రాణించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి ఏ ప్రభుత్వం చేయని విధంగా అత్యాధునిక ఉపకరణాలు పంపిణీకి ప్రభుత ్వం నాంది పలికిందన్నారు. దివ్యాంగ విద్యార్థులు కూడా అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార ్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రియాంక, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, ఎడి శైలజ, కోఆర్డినేటర్ రాంబాబు, ప్రధానోపాధ్యాయురాలు పద్మ తదితరులు పాల్గొన్నారు.

**ఓటమి విజయానికి నాంది:** క్రీడల్లో ఓటమి విజయానికి నాందిగా మార్చుకుని క్రీడాకారులు ఎదగాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట పట్టణంలో శుక్రవారం ఎస్‌జిఎం క్రికెట్ అకాడమీ మైదానంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. యువత జీవితంలో ఎదగడానికి క్రీడాస్ఫూర్తిగా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. శారీరక ధారుడ్యం, ఐకమత్యాన్ని పెంపొందించేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. స్నేహపూరిత వాతావరణంలో క్రీడలు ఆడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వెంకటనారాయణగౌడ్, గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, గుర్రం సత్యనారాయణరెడ్డి, జీవన్‌రెడ్డి, వీరబాబు, సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# ఛలో ఢిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరించిన భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**మోటకొండూర్ ప్రభాతవార్త:** మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఒక ప్రైవేట్ కార్యక్రమాలుకు భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని అనంతరం ఏబీసీడీ వర్గీకరణ కరపత్రం ఆవిష్కరించి, ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈనెల తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపడుతున్న మహా దీక్షలో పాల్గొంటున్ననట్లు ఈ సందర్భంగా అన్నారు. అదేవిధంగా పార్లమెంటరీలో కూడా ఏబీసీడీ వర్గీకరణ కోసం చర్చిసాతమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సుక్క అశోక్ మాదిగ, మచ్చ రమేష్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యేదర్శి, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బీర్ల ఐలయ్య, ఆత్మకూరు(ఎం) జడ్పిటిసి కుడిత్యాల నరేంద్ర గుప్తా, యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలాజీ గౌడ్, మోటకొండూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లంల సంజీరెడ్డి, పిఎస్‌సిఎస్‌సి చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, ఆత్మకూరు(ఎం) జన్నాయికోడి నగేష్, తిమ్మాపురం సర్పంచ్ కొమురపెల్లి రామిరెడ్డి, తండా శ్రీశైలం, ఎర్ర విట్టల్ రెడ్డి, రాజు, మదర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన, నిండని విద్యార్థుల డేటాను సమర్పించాలి



– కళాశాల ప్రిన్సిపాల్స్‌ను ఆదేశించిన జిల్లా కలెక్టర్

**భువనగిరి, ప్రభాతవార్త : 18** సంవత్సరాలు నిండిన, నిండని విద్యార్థుల వారి డేటా సమర్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డి కళాశాలల ప్రిన్సిపాల్స్‌ను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో ఎన్నికల నిర్వహణకు సంబంధించి స్వీప్ ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల ప్రిన్సిపల్స్, క్యాంపస్, అంబాసిడ్లతో ఆయన సమావేశమై ఓటరు నమోదును పెంచే విధంగా తీసుకోవాల్సిన చర్యలను విషదీకరిస్తూ మీ కళాశాలలో 18 సంవత్సరాలు నిండిన, నిండని విద్యార్థుల డేటా సేకరించి సమర్పించాలని, దీని కోసం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో నమోదు చేయాలని, అలాగే వచ్చే అక్టోబర్ 1 నాటిని 18 సంవత్సరాల వయస్సు నిండే ప్రతి విద్యార్థికి ఓటు హక్కు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థి వసతి గృహాలో ఉంటే అక్కడ లేదా వారి స్వంత ఊరిలో, డే స్కాలర్ అయితే వారి ఊరిలో ధరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫామ్ 6 ద్వారానే కాకుండా ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా కూడా ఓటు నమోదు చేసుకోవచ్చునని సూచించారు. అలాగే యువతను పెద్ద ఎత్తున ఎన్నికల ప్రక్రియలో మిళితం చేసే కార్యక్రమంలో భాగంగా స్కూల్స్, కాలేజీలలో నాటకం, పద్య రచన, గేయరచన పోటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 9,10 తరగతుల విద్యార్థులు జిల్లా విద్యాశాఖ అధికారికి, ఇంటర్, డిగ్రీ విద్యార్థులు సంబంధిత నోడల్ అధికారులకు పంప వలసిన ఉంటుందని, ఇందుకోసం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫారమ్ 6 కొత్త ఓటరు నమోదు ఎలా చేసుకోవాలి అనే వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు ఎ.భాస్కరరావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి, భువనగిరి ఆర్‌డీవో అమరేందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, భువనగిరి మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరరాచారి, అదికారులు పాల్గొన్నారు.



# నిర్మాణ పనులను త్వరితిగతిన పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్ వీరారెడ్డి



**తుర్కపల్లి ప్రభాతవార్త :** వాసాలమర్రి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అదనపు కలెక్టర్ వీరారెడ్డి పరిశీలించి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిర్మాణంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాల, ప్రాథమిక పాఠశాల, ఆరోగ్య ఉప కేంద్రం, అంగన్వాడీ కేంద్ర భవనాలను నాణ్యత లోపించకుండా త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సునంద, ఈడీ శ్యాంసుందర్‌రావు, పిఆర్‌ఈఈ వెంకటేశ్వర్లు, డిఈ గిరిజర్, స్థానిక సర్పంచ్ పోగుల ఆంజనేయులు, ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్, ఎంపీడీఓ ఉమాదేవి, ఎంపిఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

## ఓటర్ నమోదు అధికారి నల్లగొండ ఎన్.రవి



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** నల్లగొండ నియోజకవర్గం యందు నల్లగొండ మండల యందు గల ఎన్జీ కళాశాల మరియు మహిళా డిగ్రీ కళాశాలల యందు క్రమబద్ధమైన ఓటరు విద్య మరియు ఎన్నికల భాగస్వామ్యం ఓటర్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంను ఉద్దేశించి ఆర్డీఓ ఎన్.రవి మాట్లాడుతూ ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. మరియు విద్యార్థులకు ఫామ్ 6,7,8ల ప్రాధాన్యత గురించి వారికి తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న సిఈఓ జిల్లా పరిషత్ మరియు స్వీప్ జిల్లా నోడల్ అధికారి మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాధాన్యతను విద్యార్థులకు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో తహశీల్దార్ నల్లగొండ పి.శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ ఘనశ్యాం, స్వీప్ నోడల్ అధికారి నల్లగొండ నియోజకవర్గం లక్ష్మి నారాయణ, డిటి ఎలక్షన్ నల్లగొండ ఆర్ రామకృష్ణ పాల్గొన్నారు.



# అతి తక్కువ ధరలకే విదేశాలకు పార్సెల్ సేవలు

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**

తపాలా శాఖ వారు కొత్తగా ఏర్పాటు చేసిన డాక్ నిర్యాత్ సేవా కేంద్రాల ద్వారా విదేశాలకు అతి తక్కువ ధరలకే పార్సెల్‌లను పంపించే ఏర్పాటు చేసినట్లు తపాలా శాఖ నల్లగొండ నార్త్ సబ్ డివిజన్ ఇన్స్‌పెక్టర్ సిహెచ్ రవి తెలిపారు. శుక్రవారం నార్కట్‌పల్లి సబ్ పోస్టాఫీసులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విదేశాలలో ఉంటున్న బంధుమిత్రులకు పంపానుకునే వస్తువులను ఈ కేంద్రాల ద్వారా సులువుగా అతి తక్కువ ధరలకే పంపించే అవకాశం ప్రజలందరికీ అందుబాటులో ఉందని ఆయన తెలిపారు. డాక్ నిర్యాత్ కేంద్రాల ద్వారా పంపే పార్సిల్లకు డోర్ డోర్ స్టేప్ పిక్ అప్ సౌకర్యం , ప్యాకింగ్ సైకర్యం అందుబాటులో ఉండడమే కాకుండా కస్టమ్స్ శాఖ నుండి క్లియరెన్స్ కూడా వేగంగా లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా విశాలకు వస్తువులను ఎగుమతి చేసే సంస్థలు తమ ఎగుమతి, దిగుమతి లైసెన్స్‌తోపాటు జిఎస్‌టి, పాన్ వివరాలను డాక్ నిర్యాత్ కేంద్ర వెబ్ పోర్టల్‌లో నమోదు చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో సబ్ పోస్ట్‌మాస్టర్ పాపారావు, బిపిఎంలు ప్రజలు పాల్గొన్నారు.



# మట్టి గణపయ్యని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

### మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి

*మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త)*

గణేష్ నవరాత్రుల సందర్భంగా పర్యావరణ ప్రియులు, ప్రకృతి ప్రేమికులు మట్టితో తయారు చేసిన గణపతిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. శుక్రవారం స్థానిక రైతువేదికలో ప్రకృతి ప్రేమికుడు సురేష్‌గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడి విగ్రహాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణహితం కోసం ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ రసాయనలతో తయారు చేసిన వినాయకుడి విగ్రహాలను బహిష్కరించి జీవవైవిధ్యంతో కూడిన పర్యావరణానికి దోహదపడే మట్టి విగ్రహాలను వినియోగించాలన్నారు. నీటి వినియోగం, చిరుదాన్యాల వినియోగంపై సర్పంచులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పర్యావరణ రక్షణకు కృషి చేస్తున్న సురేష్‌గుప్తాను



అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వీరారెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, మండల వ్యవసాయాధికారిణి స్టేఫీగ్రాఫ్, సర్పంచులు, అల్లెందర్, బోగబోయిన రాజుయాదవ్, దొండ రామరాజుయాదవ్, ఎపిఓ కళావతి, టిఎలు రాజేశ్వరి, రేణుక, పురుషోత్తంరెడ్డి, ఎఇఒలు అజ్మీరా సైదులు, రమేష్, షఫీ, నాయకులు మద్దెల విక్టర్, కోటిరెడ్డి, మచ్చ వెంకన్న, పోలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

# హోంగార్డ్ రవీందర్‌కు ఘన నివాళి

*మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త)*

వెట్టిచాకిరీతో మగ్గుతున్న హోంగార్డుల జీవితాలకు ప్రభుత్వం భరోసా కల్పించాలంటూ. హోంగార్డులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలో స్థానిక రాజీవ్‌చౌక్ వద్ద ఆటీవేల ప్రాణత్యాగం చేసిన హోంగార్డ్ రవీందర్‌గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హోంగార్డుల సంఘం డివిజన్ అధ్యక్షుడు కోడిరెక్క కిరణ్ మాట్లాడుతూ తెలంగాణ కోసం శ్రీకాంత్‌చారి చేసిన బలిదానం లాంటిది హోంగార్డు వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతూ రవీందర్‌గౌడ్ చేసిన ఆత్మబలిదానం కూడా అలాంటిదేనన్నారు. ఆయన



ఆత్మకు శాంతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో హోంగార్డులు యాదగిరి, నర్సింహ్మా, రషీద్, సైదులు, అన్వర్, సైదానాయక్, వెంకన్న, అనిల్, మనోహర్‌రెడ్డి, బాలకృష్ణ, స్వర్ణలత, నీలా, వాణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామకృష్ణ సాయి మందిరంలో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు

*రాజాపేట, (ప్రభాతవార్త) ::*

రాజాపేట మండలం కేంద్రంలో మహిమాన్విత, పురాతన, సకల దేవత నిలయమైన, కోరికలు తీర్చే శ్రీరామకృష్ణ సాయి మందిరంలో గురువారం రాత్రి శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా, శాస్త్రబద్దంగా, సాంప్రదాయంగా గనంగా నిర్వహించారు. రాత్రి 7 గంటలకు కార్యక్రమాన్ని ప్రారంభించగా నాలుగు గంటల పాటు కార్యక్రమాలు భక్తజనసందోహం మధ్య ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నారులు, పెద్దలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో పాల్గొన్నారు. సుమారు 50 మంది చిన్నారులు ప్రత్యకంగా ముస్తాబై పూజలలో సందడి చేశారు. శ్రీకృష్ణుడి గోపికలను సంబంధించిన సినిమా పాటలపై నృత్యాలు చేశారు. కోలాటం ఆడారు. శ్రీకృష్ణుని ప్రత్యేకంగా కొలిచారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకటరామకృష్ణ ప్రసాద్‌శర్మ శ్రీస్వామి వారికి విశేషపూజలు నిర్వహించారు. పంచామృత అభివృద్ధి, వివిధ పండ్ల రసాలతో, కొబ్బరి నీళ్లతో శ్రీ స్వామి వారికి అభిషేకం చేశారు. శ్రీస్వామి వారికి ఆలయంలో ఇతర ప్రతిష్ట దేవతా మూర్తులకు అభిషేకాలు, నూతన వస్త్రాలంకరణ, పూలమాలలతో అలంకరణ నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకుని ప్రత్యేక మంత్రోచ్చారణలతో పాల్గొన్న భక్తులు గోత్రనామాలతో అష్టోత్తర పూజలు జరిపారు. ఆలయ అర్చకస్వాములు విశేష పూజలు నిర్వహించారు. పాల్గొన్న భక్తులజనులందరికి ఆలయ అర్చకస్వాములు చలివేదుల వెంకటరామకృష్ణ ప్రసాద్‌శర్మ విశిష్టతను వివరిస్తూ పాల్గొన్న భక్తజనులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. చివరగా శ్రీస్వామి వారిని ప్రత్యేక పూజలతో అందంగా అలంకరించిన ఊయలలో అధిష్టింపజేసి లాలి పాటలు, జోలపాటలు పాడారు. అనంతరం



తీర్థ, ప్రసాద వినియోగం జరిగింది. శ్రీకృష్ణ జన్మాష్టమి కార్యక్రమానికి నిర్వహణకు అవసరమైన ఖర్చును పూర్తిగా దాత బిల్ల శ్రీనివాసులు, మమత దంపతులు వారి కుటుంబసభ్యులు అందజేయగా పాల్గొన్న వారు చప్పట్లతో కృతజ్ఞతలు చెప్పారు. గతంలో ఎన్నడూ జరగని తీరులో ప్రత్యేకంగా ఆకర్షణీయంగా అద్భుతంగా శ్రీకృష్ణ జన్మాష్టం వేడుకలను ఆలయంలో జరగడం పట్ల ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేశారు. భక్తులు నారికేల సమర్పణ చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పెరికకుల సంఘం జిల్లా అధ్యక్షులు మాడిశెట్టి సత్యనారాయణ, బిజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి అశోక్‌గౌడ్, పబ్బోజు రాధమ్మ, నాళ్ళ శేఖర్, నంగునూరు రాజు, బెజుగం నాగభూషణం, మార్త జగదీశ్వర్, బెజుగం చంద్రశేఖర్, మాశెట్టి శ్రీనివాసులు, ఉప్పల శ్రీనివాసరులు, బెజుగం శ్రీనివాసులు, పుల్లూరి శ్రీనివాసులు, పెద్ది సంతోష్‌కుమార్, బుడుమ సత్యనారాయణ, బిర్రు శ్రీనివాసులు, పెంట వెంకటేశం, దీపక్, సకినాల శ్రీనివాసులు, నంగునూరు సోమయ్య, సోమసాని చంద్రం, ఆడేపు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు నుండి పోటీ చేసే అవకాశం కల్పించాలని దరఖాస్తు

*గుండాల (ప్రభాతవార్త):*

సామాన్య పేద కుటుంబంలో జన్మించా.. పార్టీ జెండానే నా ఎజెండా అంటూ నిరంతరం కాషాయ జెండాను భుజాన వేసుకుంటూ గ్రామీణ ప్రాంతంలో బీజేపీ జెండా ఎగరవేసిన గుండాల మండలం పెద్ద పడిశాల సర్పంచ్ రావుల మల్లేశం వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ తరఫున ఆలేరు నియోజకవర్గంలో పోటీ చేసేందుకు తనకు అవకాశం ఇవ్వమంటూ శుక్రవారం దరఖాస్తు చేసుకున్నారు. ఎన్నికల అప్పుడే పార్టీ కార్యకర్తలు, జెండాలను గుర్తు చేసుకునే నాయకులే కాకుండా నిరంతరం పార్టీ కోసం శ్రమించే తనకు అవకాశం కల్పించాలంటూ రాష్ట్ర పార్టీ బీజేపీ నేతలకు పెద్ద పడిశాల సర్పంచ్ విన్నపించుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోనే మారుమూల ప్రాంతం గుండాల మండలం పెద్దపడిశాల ఈ గ్రామం రాజకీయంగా ఎంతో చైతన్యం కలిగి ఉంది. ఈ గ్రామం నుంచే ఒక ఐఏఎస్, మరో ఐపిఎస్ అధికారి సైతం ఇతర ప్రాంతాల్లో రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్నారు. ఇంతటి చైతన్యం కలిగిన గ్రామంలో బీజేపీ సర్పంచ్‌గా



పోటీ చేసిన రావుల మల్లేశం ఆలేరు అసెంబ్లీ స్థానానికి పోటీ చేసే అవకాశం కల్పించాలంటూ రాష్ట్ర పార్టీ నాయకులకు శుక్రవారం దరఖాస్తు పెట్టుకున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పాదయాత్రలో అధికార పార్టీ నేతల నుంచి ఎదురైన ప్రతిఘటనలో పార్టీ తరఫున ముందుండి పోరాడి చావు బతుకుల మధ్య బయటపడ్డ తనకు అవకాశం కల్పించాలని రాష్ట్ర పార్టీ నేతలకు విజ్ఞప్తి చేశారు.




# బీసీల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ

*ఆలేరు, సెప్టెంబర్ 8, (ప్రభాతవార్త):*



అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు 60 సీట్లు సీఎం సీట్లు బీసీలకు ఇవ్వాల్సి ందేనని సామాజిక న్యాయం సబంద కులాల రాజ్యాధికారం దక్కాలని సెప్టెంబర్ 10న జరిగే బీసీల సింహ గర్జన పోస్టర్‌ను బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు పేరపు రాములు ఆధ్వర్యంలో స్థానిక పట్టణ కేంద్రం శుక్రవారం రోజున పోస్టర్లును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాని కో సీటు బీసీలకే ఓటు మేమెంతో మాకంతా, ఓటు మనదే సీటు మనదే ఇదే మా విధానం బీసీల నినాదం అని, ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు నీవు కాకపోతే ఇంకెవరు లేచి రా ఇదే అదను బీసీ జెండా పట్టు రాజ్యాధికారం చేపట్టు, నా బీసీ అన్నారా అక్కలారా మన స్వయం పాలన కోసం మన రాష్ట్రంలో మా రాజ్యంలో మన రాజ్యం కోసం జరిగే మన బీసీల సింహగర్జనకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎగ్గిడి శ్రీశైలం, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ఉపాధ్యక్షులు ఖమ్మంపల్లి శ్రీరాములు, జంపాల అంజయ్య, పల్లెపాటి సత్యనారాయణ, జిల్లా మహిళా అధ్యక్షులు ఝాన్సీ, కదూరి అచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

*ఆలేరు, సెప్టెంబర్ 8, (ప్రభాతవార్త):*

ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన బింగి శ్రీనివాస్ కూతురు వివాహానికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి శుక్రవారం రోజున స్థానిక వైఎస్ఎన్ గార్డెన్‌లో జరిగిన వివాహానికి హాజరై



నూతన వధూవరులను ఆశీర్వ దించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బేతి రాములు, జిల్లా గ్రంథాలయం డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, మదనపల్లి గ్రామ సర్పంచ్ కోటగిరి పాండరి, ఏఎంసీ డైరెక్టర్ పాశికంటి శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, ఎస్‌కే మహమూద్, చింతకింది సిద్ధులు, అందె భరత్, ప్రశాంత్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

*మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త)*



మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో స్థానిక కనుకదుర్గదేవాలయం వద్ద కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంగా కృష్ణాష్టమి ఉత్సవ సమితి సభ్యులు గుడిపాటి కోటయ్యయాదవ్, పొదిల వెంకన్నయాదవ్, నాగనబోయిన నాగరాజులు మాట్లాడుతూ భవిష్యత్ తరాల వారికి మన పండుగల విశిష్టత అందులో ఉన్న విజ్ఞానపరమైన విషయాలను తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. పూజానా కార్యక్రమం అనంతరం 2వేల మందికి టిపిసిసి ప్రధానకార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కోలాట నడుమ ఊరేగింపు, ఉట్లు కొట్టే కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పగిడి రామలింగయ్యయాదవ్, చల్లా సోమలింగం, కంచగట్ల లింగయ్యయాదవ్, వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, చిరుమర్రి కృష్ణయ్య, పొదిల శ్రీనివాస్, ముదిరెడ్డి నర్సిరెడ్డితో పాటు పెద్దబోయిన వెంకన్నయాదవ్, రామకృష్ణ, శివాజీ, నాగరాజు, శరత్, గణేష్, మహేష్, బొలిగొర్ల సాయి, పొదిల నళిని, గుడిపాటి లలిత, పార్వతి, కృష్ణవేణి, భవాని తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్ మార్గదర్శకాల కై అవగాహన కార్యక్రమాలు

## విద్యార్థులు తప్పక సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేట,సెప్టెంబర్09(ప్రభాతవార్త):

జిల్లాలో నిర్మాణ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో కెరియర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శంకర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో వెరిజాన్ కంపెనీ నిర్మాణ్ సంస్థకు అందించిన వాహనం ద్వారా జిల్లాలో ఈ నెల 8వ తేదీ నుండి10తేదీ వరకు 9వ తరగతి నుండి డిగ్రీ వరకు విద్యానభ్యసిస్తున్న విద్యార్థులకు భవిష్యత్ మార్గదర్శకాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 8న సూర్యాపేట నందు గిరిజన బాలుర వసతి గృహం , గిరిజన బాలికల వసతి గృహం, గిరిజన బాలుర కళాశాల అలాగే చివ్వేంల గిరిజన బాలికల వసతి గృహం,నెమ్మికల్ నందు గిరిజన బాలుర వసతి గృహం నందు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. 9వ తేదీన కోదాడ లోని గిరిజన బాలికల ఆశ్రమం పాఠశాల, హుజూర్ నగర్ గిరిజన బాలుర వసతి గృహం అలాగే పాలకీడు లో బాలుర వసతి గృహం నందు , 10 న తిరుమల గిరి లో గిరిజన బాలికల వసతి గృహం, బాలుర వసతి గృహం అలాగే తుంగతుర్తి లో బాలుర వసతి గృహం లలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని విద్యార్థులు ఇట్టి సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ పర్యవేక్షకులు అంజాద్,కార్యాలయ సిబ్బంది, నిర్మాణ్ సంస్థ సీనియర్ కౌన్సిలర్ కె. కళింగ, యన్. సాయిబాబా, ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఆంధ్రులకు తాకట్టు పెడుతున్న తెలంగాణ కాంగ్రెస్

మోత్కూరు, ప్రభాతవార్త :

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికార దాహంతో రోజురోజుకు దిగజారిపోతుందని అమలు చేయలేని హామీలను ఇచ్చుకుంటూ ఎటువంటి క్లారిఫికేషన్ లేని డిక్లరేషన్‌లు ఇచ్చుకుంటూ ఆఖరికి తమ మీద తమకే నమ్మకం లేక ఆంధ్రనాయకులను, తెలంగాణ వ్యతిరేకియులైన వై.ఎస్.షర్మిల, కే.వీ.పీ.రామచంద్రరావు వంటి వారిని తెలంగాణ ప్రజల నెత్తిన పెట్టాలని చూస్తున్నారని దీనిని ప్రజలు గమనిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొడ్డుపల్లి కళ్యాణ్‌చక్రవర్తి శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. 2014లో తెలంగాణ ఏర్పడగానే చంద్రబాబు నాయుడు కేంద్రంలో ఉన్న బిజేపీ సహకారంతో పోలవరం ప్రాజెక్టు కోసమని నిర్లక్ష్యంగా ఏడు మండలాలకు ఆంధ్రలో కలుపుకున్నారని, తెలంగాణ బాగు ఓర్వలేని చంద్రబాబునాయుడు అనుచరుడు రేవంత్‌రెడ్డి, టీపీసీసీకి అధ్యక్షుడు కావడమే ఒక వింత అనుకుంటే ఇప్పుడు వై.ఎస్.షర్మిల, కే.వీ.పీ.రామచంద్రరావు వంటి వారిని చేర్చుకోవాలనుకోవడం, భట్టి విక్రమార్క వంటి నాయకులు ఇడుపుల పాయకు వెళ్ళి వైఎస్సార్‌కు నివాళులు అర్పించి రావడం వంటి చర్యలు తెలంగాణ సమాజం నిర్ఘాంతపోయేలా చేస్తున్నాయని అన్నారు.



ఎవరివళ్ళ తెలంగాణ ఆగం అయ్యిందో ఎవరి వల్ల తెలంగాణ ప్రాంతం వెనుకబడిందో ఎవరి సవతి ప్రేమతో తెలంగాణ ప్రజలు మోసపోయి గోస పడ్డారో ఎవరికి వల్లనైతే తెలంగాణ సమాజం అణివేయడబడిందో మళ్ళి వాళ్ళనే ఈ ప్రాంతానికి తీసుకొచిన వారిని పెత్తనం ఇచ్చి తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండి రానున్న ఎన్నికల్లో పొలిమేర దాకా తరిమికొట్టాలని తగిన బుద్ధి చెప్పాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి కేసిఆర్ శ్రీరామ రక్ష అని, సబ్బండ వర్గాలు ఆయన పాలనలోనే సుభిక్షంగా ఉండగలవని, రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెంది అగ్రగామి అవ్వగలదని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కేసిఆర్‌ను మరోసారి సీఎంగా చేయాలని, మన ఎమ్మెల్యే గాధరికిషోర్‌ను హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు.

# మేరా దేశ్ మేర మట్టి కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగ్యస్వాములు కావాలి

గుండాల ప్రభాతవార్త:

మండలంలోని అనంతారం గ్రామంలో మేరా దేవ్ మేరా మట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పల్లెపాటి సత్యనారాయణ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 75వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటి నుండి దేశం కోసం మట్టి సేకరించి దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమరవీరుల స్మారకార్థం ఏర్పాటు చేస్తున్న దేశ రాజధాని ఢిల్లీలో 75 ఎకరాల్లో అమరవీరుల స్మారక స్థూపం నిర్మాణం కోసం ఇంటింటి నుండి మట్టి సేకరణ కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎలాంటి స్వార్థం లేకుండా దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమరవీరులను గుర్తు చేసుకోవడం కోసమే ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇప్పుడు ప్రపంచ దేశాలలో నెంబర్ వన్ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయత్వంలో బీజేపీ తెలంగాణలో అధికారంలోకి వస్తుందని అన్నారు. అదేవిధంగా మేరా దేశ్ మేరా మట్టి



ప్రోగాం ఇంచార్జ్ అచ్చయ్య అధ్యక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు మారాటి బీరప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు కొరారి రుద్రయ్య, బూత్ అధ్యక్షులు వెంకటరెడ్డి, ఎలిమినేటి ఎల్లయ్య, కే.సత్తయ్య, ఇట్టబోయిన రమేష్, నరసింహులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి ఖాల్లాపై బీసీ అభ్యర్థిగా కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

## -పంజాల రామాంజనేయులు గౌడ్

భువనగిరి ప్రభాతవార్త:

త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి కిలాపై కాంగ్రెస్ బీసీ అభ్యర్థి విజయం సాధించి జెండా ఎగరేస్తారని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్ అన్నారు. శుక్రవారం రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏఐసిసి ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులకు కాంగ్రెస్ పార్టీ టికెట్ల కేటాయింపులో పార్టీ పదవులలో అధిక ప్రాధాన్యత కల్పించాలని నిర్ణయించడం హర్షనీయమని అన్నారు. అందులో భాగంగానే కర్ణాటక ఫార్ములా తరహాలో ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో రెండు లేదా అంతకంటే ఎక్కువ నియోజకవర్గాలలో బీసీ అభ్యర్థులను బరిలో దింపుతామని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించినందున హర్షం వెలిబుచ్చారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ.. బెంగుళూరు బ్రదర్స్ పైళ్ల శేఖర్‌రెడ్డి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మరోసారి భువనగిరి నియోజకవర్గ ప్రజలను మోసం చేయడానికి దోచుకోవడానికి కార్పొరేట్ పారాషూట్ విధానం మేరకు ప్రజల మీద దండయాత్ర చేయడానికి బయలుదేరారని విమర్శించారు. భువనగిరి ప్రజలంతా చైతన్యాన్ని ప్రదర్శించి బెంగళూరు బ్రదర్స్‌ను తరిమి కొట్టాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, వలిగొండ జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు మంగ ప్రవీణ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, గ్యాస్ చిన్న సురేందర్, పట్లోళ్ల శ్యామ్ గౌడ్, కౌన్సిలర్ పడిగెల ప్రదీప్, పుట్ట గిరీష్ కుమార్ గౌడ్, టంటం లక్ష్మయ్య, జిట్ట మల్లారెడ్డి, వాసుదేవా రెడ్డి, దాసరి మధు, అమానత్, సిరికొండ శివకుమార్, గుమ్మిడేలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట వార్త

# రామకృష్ణ విద్యాలయంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

ఆలేరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రంలో శుక్రవారం రోజున బండి రాజుల శంకర్ ఆధ్వర్యంలో రామకృష్ణ విద్యాలయంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు కృష్ణుడు రాదా వేషదారణతో కోలాట నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామకృష్ణ విద్యాలయం ఆద్యాపకులు రమేష్ సిద్దులు, జయ, పరమేశ్వరి, లలిత, లక్ష్మీ ప్రసన్న, విద్యార్థి విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల రాస్తారోకో

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

వానాకాలం సీజన్‌లో వరి పంటకు అవసరమైన యూరియా కొరత నెలకొనడంతో మండలంలోని రైతులు ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం ఎదుట రైతులు రైతులు రాస్తారోకో నిర్వహించారు. యూరియా కోసం పడిగాపులు కాస్తున్నామని అయినప్పటికీ అవసర ం మేరకు యూరియా లభించలేదని వాపోతున్నారు. పోలీసులు జోక్యం చేసుకుని రైతులకు సర్దిచెప్పడంతో రైతులు రాస్తారోకోను విరమించారు. అధికారులు స్పందించి రైతులకు అవసరం మేరకు యూరియా అందించాలని, యూరియా కొరత లేకుండా చూడాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ

నడిగూడెం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

స్థానిక శ్రీ కోదండరామస్వామి, రత్నవరం హరిహర క్షేత్రంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా కుంకుమ పూజలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున ఈ పూజల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. కుంకుమ, గాజులు, వస్త్రాలను అమ్మవారికి సమర్పించారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. అమ్మవారికి పాలు, పండ్లు నైవేద్యంగా సమర్పించారు. కుంకుమ పూజల ప్రాధాన్యతను తెలియజేశారు. చివరి శ్రావణ శుక్రవారం కావడంతో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమం ముగిసింది.

# పదోన్నతి పొందిన అడిషనల్ పౌర సంబంధాల అధికారి వెంకటేశ్వరరావు



భువనగిరి, ప్రభాతవార్త :

అడిషనల్ పౌర సంబంధాల అధికారి పీ.వెంకటేశ్వరరావు జిల్లా పౌర సంబంధాల అధికారిగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# ప్రాంతీయ భాషకు పట్టం కట్టిన వైతాళికుడు కాళోజీ

### కాళోజీ జయంతి సందర్భంగానే తెలంగాణ భాషా దినోత్సవం

రాజాపేట ప్రభాతవార్త:

ప్రజాకవి, రచయిత, ఉద్యమకారుడు, నిత్యచైతన్యశీలి, జీవితమే ఉద్యమంగా– ఉద్యమమే ఊపిరిగా జీవించిన తెలంగాణ వైతాళికుడు కాళోజి. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను, సమాజంలో అసమానతలను నిలదీసిన నిరంతర కార్యశీలి, తనకోసం కాకుండా ఇతరుల బాగోగుల కోసం పోరాడేతత్వం గల సామాజిక స్పృహ కలిగిన ప్రజాకవి. ఏ భాషా సాహిత్యాలైనా ఆ ప్రాంత జీవన స్థితిగతులను, చారిత్రక ప్రాధాన్యతలను వ్యక్తపరిచే అమూల్య సాధనాలు, ఆ క్రమంలోనే తెలంగాణ నేల ప్రాశస్త్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన ఘనత సాహిత్యానికే దక్కుతుంది. రచనకు భాష ప్రాణాధారం, ఆ భాషా శైలి జన వ్యవహారినికి దగ్గరగా ఉంటే ఆ రచన దేదీప్యమానమవుతుంది. అందుకే కాళోజి బడి పలుకుల భాష కాదు, పలుకుబడుల బాష కావాలని నొక్కి చెప్పాడు. అందుకే కాళోజిని తెలంగాణ భాషా సాంస్కృతికి ప్రతీకగా చెపుతారు. ఇతను వివక్ష ఎక్కడున్నా వ్యతిరేకించాడు. మంచి ఎక్కడున్నా స్వాగతించాడు. అన్యాయం, అణిచివేతలపై తిరుగబడ్డాడు. తెలంగాణ పక్షాన నిలిచి తాడిత–పీడిత ప్రజల గుండెల్లో కొలువైన కకవి ఆయన మాటల్లో చేతల్లో, ఆలోచనల్లో, ఆవేదనలో, వేషభాషలో, తెలంగాణ స్వరూప స్వభావలను సంపూర్ణంగా దర్శింపజేసిన తెలంగాణ ప్రాంతీయ కవి కాళోజి. ఆయన



చేసిన భాషా కృషిని తెలంగాణ ప్రభుత్వం గుర్తించి ఆయన జయంతిని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 9న తెలంగాణ భాష దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.

# కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న 30 దళిత కుటుంబాలు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

ఆలేరు నియోజకవర్గం గుండాల మండలంలోని సుద్దాల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 30 మంది దళిత కుటుంబాలు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి బీర్ల ఐలయ్య ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ .. సుద్దాల గ్రామంలో 40 మంది నిరుపేద దళిత కుటుంబాలు ఉంటే కేవలం మూడు కుటుంబాలకు మాత్రమే దళితబంధు ఇవ్వడం ఎంత వరకు సమంజసం అని, మేము బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని, కానీ వారికి దగ్గరున్న పైరవీలు చేసుకున్న పైరవీలు చేసుకునే వారికే దళిత బంధు ఇచ్చారని ఆరోపించారు. వీరు చేస్తున్న రాజకీయం చూడలేక, పార్టీలో ఉన్న జరిగే మోసాలను చూడలేక బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరామని అన్నారు. ఈ సారి బీర్ల ఐలయ్యను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మబ్బు యాదగిరి, బద్దుల ఎల్లయ్య, మబ్బు పెద్ద యాదయ్య,



ఎర్రబాష, తుంగ నవీన్‌కుమార్, మబ్బు నరేష్, ఎర్ర నరసింహా, ఎర్ర సమ్మయ్య, బత్తుల మల్లయ్య, మబ్బు మహేష్, మబ్బు లక్షీనరసయ్య, మబ్బు లక్ష్మమ్మ, మబ్బు గోపాల్, నక్క రాములు, గడ్డం వెంకటయ్య, ఎర్ర శ్రీను, గురుకు నరసింహా, కట్కూరు చంద్రయ్య, మబ్బు నరసింహా, పొదల నరసయ్య, మబ్బు ఉమేష్, నక్క యాదమ్మ,మబ్బు మాతయ్య, బత్తుల సోమయ్య, బత్తుల కృష్ణమ్మ, మబ్బు లక్ష్మి, మబ్బు శోభ, గడ్డం నాంశారమ్మ, గడ్డం అనిత, తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

# ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు ఘనసన్మానం

వలిగొండ, ప్రభాతవార్త :

డా.సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన వేడుకల్లో భాగంగా ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా మండలంలో సంఘం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైస్ ఎంపీపీ బాతరాజు ఉమబాలనర్సింహ ఆధ్వర్యంలో ఎంపీటీసీ పరిధి వర్కట్‌పల్లి, సంగ్రం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేయుచున్న ఉపాధ్యాయులను, ఉపాధ్యాయురాళ్ళను పూలమాలలతో, శాలువాలతో మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. సమసమాజ నిర్మాతలు గురువులేనని, ప్రతి విద్యార్ధి గురువులను పూజించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభవం, అర్హతల గల ఉపాద్యాయులు ఉంటారని, ప్రైవేటు కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని అన్నారు. సంగం గ్రామంలోని విద్యార్థిని, విద్యార్థులు ప్రైవేట కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకుంటున్నారని, అందుకు ఉపాధ్యాయుల పనితీరుకు నిదర్శనం సంగం, వర్కట్‌పల్లి పాఠశాలలు అని అన్నారు. ఇదే స్పూర్తితో విద్యను భోధించి జిల్లాలోనే మొదటి స్థానం వచ్చే విధంగా విద్యార్థులను తీర్చి దిద్దాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కీసరి రాంరెడ్డి,



ప్రధానోపాధ్యాయులుపిర్యాల దామోదర్, ఎస్ఎంసీ చైర్మన్ దుబ్బ జయమ్మ, ఉపాధ్యాయులు మాశెట్టి శ్రీనివాస్, తోట భాస్కర్‌రావు, కస్తూరి శాంతకుమారి, ఎస్.వెంకట్‌రెడ్డి, చిక్క సుజాత, ఎడ్ల స్వర్ణలత, చెరుకు వెంకటస్వామి, రాచకొండ ప్రభావతి, ఆర్.శోభ, కే.మమత, పీ.పార్వతి, జీ.మచ్చేందర్, టీ.కిషోర్‌కుమార్, వర్కల్‌పల్లి ప్రధానోపాధ్యాయులు అనీస్‌హమ్మద్, ఉపాద్యాయులు శ్రీనివాస్, మహేష్, స్వప్న, సమీనాభేగం, కిష్టయ్య, సోమ్‌లా నాయక్, అంగన్‌వాడీ టీచర్‌లు కీసరి ప్రేమలత, బీ.సుజాత, సీ.హెచ్.రజిని, పీ.సరిత, పీ.విజయ, యూ.సుజాత, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సీపీయం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

వలిగొండ, ప్రభాతవార్త :

సెప్టెంబర్ 12,13వ తేదీల్లో వలిగొండ మండలం కేంద్రంలో జరుగు మండ స్థాయి సీపీఎం రాజకీయ శిక్షణ తరగుతలను జయప్రదం చేయాలని సీపీయం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో శిక్షణ తరగతుల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ .. రాజకీయ శిక్షణ తరగతుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై చర్చించడం జరుగుతుందని అన్నారు. సీపీయం నిర్వహిస్తున్న ఈ రెండు రోజుల శిక్షణ తరగతుల్లో ప్రభుత్వ విధానాలపై చర్చించి భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందిచడం జరుగుతుందని, ఈ శిక్షణ తరగతుల్లో ముఖ్యఅతిధులుగా సీపీయం రాష్ట్ర, జిల్లా నాయకత్వం పాల్గొంటుందని తెలిపారు. శిక్షణ తరగతుల జయప్రదం కోసం వామపక్ష శ్రేయోషిలాషులు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సీపీయం మండల కార్యదర్శి వర్గ సభ్యులు



కల్లూరి రాంచందర్, సీపీయం మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్, పట్టణ కార్యదర్శి గర్దాస్ నరసింహా, నాయకులు, దొడ్డి భిక్షపతి, రాధారపు మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త



# యూరియా కోసం రైతుల పాట్లు

వలిగొండ, ప్రభాతవార్త :



యూరియా కొరత ఉండగా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ కేంద్రానికి 400ల బస్తాలు రాగా శుక్రవారం సుమారు 300 మంది రైతులు యూరియా కోసం లైన్ కట్టి ఆందోళనలో ఉన్నారు. వచ్చిన 400ల బస్తాలు ఎంత ప్రైవేటు దుకాణాలలో అధిక ధరలకు విక్రయిస్తుండగా పీఏసీఎస్‌కు రైతులు అధిక మొత్తంలో చేరుకున్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ అందజేత

వలిగొండ, ప్రభాతవార్త ::



మండలంలోని పహిల్వాన్‌పురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీపుల్స్ ఫర్ ఇండియా సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్‌ను సంస్థ ప్రతినిధులు శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.కస్తూరికి అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. పీపుల్స్ ఫర్ ఇండియా సంస్థ గత సంవత్సరం విద్యార్థులచే విలువలతో ముందడుగు నాయకత్వ లక్షణాలు పెంపొందించుట అనే అంశాలపై వివరించడంతో కంప్యూటర్‌ను బహూకరించడం జరిగిందని అన్నారు. సంస్థ వ్యవస్థాపకులు పబ్బతి సూరజ్, బృగుమల్ల వందన, వైస్ ప్రెసిడెంట్ అరవింద్‌లకు పాఠశాల పక్షాన కృతజ్ఞతలుతెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ నూతన భవన పనులు ప్రారంభించిన సర్పంచ్ సందీప్

వలిగొండ, ప్రభాతవార్త :



మండలంలోని జాలు కాలువ గ్రామంలో ఎంజీఆర్ఆర్ఈసీఎస్ నిధులు రూ.20లక్షలతో తల పెట్టిన గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణ పనులను శుక్రవారం సర్పంచ్ మద్దెల సందీప్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లా డుతూ .. త్వరలోనే భవన నిర్మాణం చేపట్టి అందుబాటులోకి తీసుక ువస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జే.అపర్ణ, హుసేన్, ఎంకులు, అలీబాదుర్, మీనయ్య, కిష్ణయ్య, అంజయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చల్లూరులో కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

రాజాపేట, ప్రభాతవార్త :



రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో కళ్యాణలక్ష్మి చెక్కులు శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. కర్క లక్ష్మి, చిగుళ్ళ మీనమ్మ, సట్టా మాధవిలకు అందించారు.ఈ కార్యక్రమంలో రాజాపేట ఆర్ఐ సలీం, మదర్‌డైరీ డైరెక్టర్ అరకల గాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కాంర్యదర్శి సామల రమేష్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పీఏ సీఎస్ డైరెక్టర్ గుంటి కృష్ణలు కలిసి చెక్కులు అందజేశారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

నేరేడుచర్ల లయన్ స్క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విదా ్యర్థినీ విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ, చిత్రలేఖనం పోటీలను నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో గెలుపొందిన విద్యా ర్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాసరావు అధ్యక్షతన లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్ స్క్లబ్ జోన్ చైర్మన్ ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి, మాజీ అధ ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు, లయన్ స్క్లబ్ సభ్యులు గంటా రంగారెడ్డి, లాయర్ విశ్వనాథం, పాఠశాల




ఉపాధ్యాయులు నరసాకుమారి, పద్మావతి, శౌరి, కట్ట వెంకటేశ్వరరావు, నరసింహారావు, కృష్ణప్రసాద్, పిడి.రవి, కల్పన, భవాని, నగేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఓటర్ల నమోదుపట్ల బిఎల్‌వోలు శ్రద్ధ చూపాలి

మేళ్ళచెరువు సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండలస్థాయి బిఎల్‌వోల సమావేశంలో హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో నూతన యువతీ యువకుల ఓటర్లను శ్రద్ధగా నమోదు చేయాలని, ఓటర్ జాబితాలో ఉన్న తప్పు ఒప్పులను, చిరునామా మార్పులను ప్రతే ్యక శ్రద్ధతో సవరణలు చేయాలని, ఓటర్లందరి సెల్ నెంబర్లు నమోదు చేయాలని, ఓటర్ జాబితాల సవరణ కార్యక్రమాల



పట్ల బిఎల్‌వో లంతా ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ సమావేశంలో తహసిల్దార్ జో ్యతి, ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్, డిప్యూటి ఎంఆర్‌వో నాగేశ్వరరావు, గార్లపాటి వాసుదేవరావు, మంత్రిప్రగడ శశిధర్‌తోపాటు పలువురు రెవిన్యూ అధికారులు, అన్ని గ్రామాలకు చెందిన 42మంది బిఎల్‌వోలు పాల్గొన్నారు.

# విద్యావాలంటీర్ల వేతనాలకు మై హోం ఆర్థిక సహాయం

మఠంపల్లి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

మండలంలోని చౌటపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న విద్యా వాలంటీర్లు 2023-24 సంవత్సర వేతనాల కొరకు మై హోం సిమెంట్స్‌వారు శుక్రవారం పాఠశాలలో సర్పంచ్ కృష్ణవేణి నరేష్ ప్రధానోపాధ్యాయుడు లూర్థుమారెడ్డికి పరిశ్రమ జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వరరావు, పరిశ్రమ అడ్వయిజర్ జగన్నాధరావులు రూ.లక్ష చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా పరిశ్రమ అధికారులు మాట్లాడుతూ మైహో ం ఇండస్ట్రీస్ ప్రై.లిమిటెడ్,సోషల్ రెస్పాన్సిబిలిటి కార్య క్రమంలో భాగంగా ఈ చెక్కును అందజేయడం జరిగిందని అన్నారు. పరిశ్రమ పరిధిలోని చౌటపల్లి గ్రామానికి మౌలిక సదుపాయాల కోసం, గ్రామాభివృద్ధి కోసం గతంలో అనేక నిధులు కేటాయించడం జరిగిందని, పరిశ్రమ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్య క్రమంలో పరిశ్రమ



అధికారులు రత్నం, ఏజిఎం శ్రీనివాస్, శ్రీహరి, పాఠశాల ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణపరమాత్మకు ఘనంగా సహస్రనామార్చనలు

మేళ్ళచెరువు సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శు క్రవారం రాధాకృష్ణులకు సహస్రనామార్చనలు, అభిషేకములు, హారతులు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, వాసుద ేవాచార్యులు, సుదాకర్‌రావు, రాము, శ్రీనివాస్, వెంకటరత్నంతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నేత్ర దానం మహా దానం

నూతనకల్ 08 ప్రభాతవార్త

నేత్ర దానం మహా దానమని డాక్టర్ కేశవరావు సరోజిని దేవి అన్నారు. శుక్రవారం 38వ జాతీయ నేత్ర దాన పక్షోత్సవాల సందర్భంగా మండల కేంద్రానికి చెందిన ఎనిగతల బక్కమ్మ తాను చనిపోతూ మరొకరికి వెలుగులు పంచడం గొప్ప దానమని అన్నారు. అనంతరం వారి యొక్క కుటుంబ సభ్యులను సరోజిని దేవి నేత్ర వైద్యశాల వారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజలింగం, మోజీలి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవెంకటేశ్వరుని రధోత్సవం

మేళ్ళచెరువు సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్ళచెరువులో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల కార ్యక్రమాలలో భాగంగా శ్రీవెంకటేశ్వరుని రధోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మేళతాళములతో, భజన కోలాటములతో రధోత్సవం పురవీధులలో ఊరేగింపు కార్య క్రమాలు కన్నులపండువగా జరిగాయి. శ్రీకృష్ణ జయంతి సందర్భంగా అన్ని గ్రామాలలో ఉట్ల ఉత్సవములు, శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు, తిరువీధిసేవలు, ఊంజల్ సేవలు, విశేష అభిషేకములు, అర్చనలు, పలు ప్రత్యేక పూజ కార ్యక్రమాలు, సాంస్కృతిక కార్య క్రమాలు ఉత్సాహభరితంగా జరిగాయి. స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ శ్రీ నగర్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శాస్త్రోక్తంగా అత ్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవచార్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చ కులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఛలో నల్లగొండను జయప్రదం చేయండి

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



నేరేడుచర్ల పట్టణంలో మజీద్ ఏ రహమానియాలో సెప్టెంబర్ 10న నల్లగొండలో ముస్లిం సమస్యల పరిష్కారం కోసం జమాయతే ఉలేమాయే హింద్ ఆధ్వర ్యంలో జరిగే బహిరంగ సభ విజయవంతం చేయాలని గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల బాధ్యులు ఎం.ఎ.భారీ మాట్లాడుతూ బహిరంగ సభలో జమాయతే ఉలేమాయే హింద్ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా పీర్ షబ్బీర్ అహ్మద్ అధ్యక్షతన జరిగే ఈ బహిరంగ సభలో అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మౌలానా అబ్దుల్ ఖాదిర్, మౌలానా హసన్‌సాహెబ్, మౌలానా అబ్దుల్లా, ముఫ్తి సోయబుల్లా ఖాస్మి, మజీద్ బాధ్ ్యలు మహ్మద్ ఖాదర్ పాషా, ఇబ్రహీం, యూసుఫ్, జానీ సోహెల్, కరీం తదితరులు పాల్గొనా ్నరు.

# వెంకటరామాపురం పాఠశాలకు రూ.లక్ష మై హోం విరాళం

మేళ్ళచెరువు సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

మండలంలోని వెంకట రామాపురంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్ర వారం స్వీపర్ల విద్యావాలంటీర్ల వేతనాల కోసం మై హోం ఇండ స్ట్రీయస్ మహా సిమెంట్ వారు రూ.లక్ష విరాళం చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ అధికారులు డా.నాగే శ్వరరావు,



జగన్నాధరావు, శ్రీనివాసరావు, సిద్ధం వెంకటరత్నం, ప్రధా నోపాధ్యాయులు గోవి ందనాయక్, బేత వీరనాగిరెడ్డి, ఆకాశపు పవ న్‌కుమార్‌తోపాటు ఉపాధ్యా యులు, గ్రామపెద్దలు పాల్గొనా ్నరు.

# క్రీడా పాఠశాలకు విద్యార్థులు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయం

తుంగతుర్తి 08 ప్రభాతవార్త

మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలకు చెందిన 13 మంది విద్యార్థులు హైదరాబాదులోని హకీంపేట క్రీడా పాఠశాలకు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమని మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలను సందర్శించి క్రీడా పాఠశాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించి మెమోంటోలను బహుకరించారు. అంతేగాక దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఝాన్సీ, కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు కూరపాటి రవిందర్ మాట్లాడుతూ కార్పోరేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ మేరకు విద్యార్థులను మెమొంటోలతో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు చిత్తలూరు వెంకట్రామనరసమ్మను జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన మల్లెపాక రవిందర్‌ను శాలువాతో సన్మానించి మెమోంటో అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి బోయిని లింగయ్య మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయ బృందం కృషిని అభినందించడంతో పాటుగా క్రీడా పాఠశాలలో సీటు సాధించిన విద్యార్థులు బాగా రాణించాలని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని తల్లిదండ్రులకు గ్రామానికి విద్య నేర్పిన గురువులకు మంచి పేరు



తీసుకురావాలని తెలిపారు. దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఝాన్సీ మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్య కమిటీ చైర్మెన్ పుల్లూరు అంబేద్కర్, ఉన్నత పాఠశాల యజమాన్య కమిటీ చైర్మెన్ లక్ష్మినారాయణ, సీనియర్ ఉపాధ్యాయులు మోతె శ్రీనివాస్, ఉప సర్పంచ్ భాషబోయిన వెంకన్న, సింగిల్‌విండో చైర్మెన్ యాకయ్య, మాజీ సర్పంచ్ తునికి సాయిలు, గ్రామ పెద్దలు అంజయ్య, మల్లేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీనివాస్, ఎల్లయ్య, జ్యోతి, ఆంజనేయులు, మంజుల, రమాదేవి, యమున, వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకన్న మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# నిందితులు అరెస్టు రిమాండ్

నూతనకల్ 08 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎర్రపాడు గ్రామంలో ఈ నెల 27న జరిగిన భూతగాదాలు పాత కక్షల దృష్టిలో ఉంచుకొని ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందారని ఈ హత్యకు కారకులైన వారిని అరెస్టు చేసి రిమాండ్ చేస్తున్నట్లు సూర్యాపేట డిఎస్పీ నాగభూషణ్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన లింగాల వెంకటయ్య లింగాల అంజయ్య వీరిద్దరు అన్నదమ్ములు. వారి యొక్క కుమారులు ఒకరిపై ఒకరు దాడి చేసుకోగా తీవ్ర గాయాల పాలైన లింగాల ఉప్పలయ్య ఈ నెల మంగళవారం మృతి చెందాడు. ఈ హత్యకు కారకులైన



13 మందిని అరెస్టు చేసి రిమాండ్ చేసి కోర్టుకు తరలిస్తున్నట్లు తెలిపారు. కేసును తక్కువ సమయంలో చేధించిన పోలీస్ సిబ్బందిని డిఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సిఐ బ్రహ్మమురారి, స్థానిక ఎస్ఐ నరేష్, పోలీస్ సిబ్బంది అరవింద్, తిరుపతయ్య, శ్రీను, మల్లయ్య, నారాయణ, లక్ష్మణ్, విజయ్, అమృత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ల ఎన్నిక

నాగారం 08 ప్రభాతవార్త



నాగారం మండలం ఈటూరు గ్రామం పంచాయతీలోని మత్స్య సహకార సంఘం డైరెక్టర్ ఎన్నికలు 245 మంది సొసైటీ సభ్యులు ఉండగా ఈటూరులో ఎన్నికల అసిస్టెంట్ రిజిస్టర్ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం బ్యాలెట్ పద్దతిన ఎన్నికలు నిర్వహించారు. 31 నామినేషన్ దాఖలు చేయగా 9 మంది డైరెక్టర్లుగా విజయం సాధించారు. కార్యవర్గ సభ్యులు నంగునూరు మంగమ్మ, మేడబోయిన యాదమ్మ, పెద్దపెల్లి శంకర్, యాదగిరి, ప్రకాష్, నరేష్‌శ్రీనివాస్, సైదులు, సత్తయ్యలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రొసిడింగ్ ఆఫీసర్ నాగేశ్వరరావు, అసిస్టెంట్ ప్రొసిడింగ్ ఆఫీసర్ రామచంద్రయ్య, అంజయ్య, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# ఓటర్ నమోదుపై వినూత్న పద్దతిలో అవగాహన

నాగారం 08 ప్రభాతవార్త



ఓటర్ నమోదుపై వినూత్న పద్దతిలో మండల మహిళా సమాఖ్య కార్యాలయం ఆధ్వర్యంలో మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామపంచాయతీ కార్యాలయం నందు శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల తహసీల్దార్ బ్రహ్మయ్య హాజరై ముగ్గుల పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డి.కొత్తపల్లి గ్రామానికి రూ.1000, ఫణిగిరి గ్రామానికి రూ.500, నాగారం గ్రామానికి రూ.300 నగదును బహుమతిగా ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శోభరాణి, ఏపిఎం శోభ, ఆర్ఐ లక్ష్మినారాయణ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వశక్తితో అభివృద్ధి సాధించాలి

జాజిరెడ్డిగూడెం 08 ప్రభాతవార్త



యువత స్వశక్తితో అభివృద్ధి సాధించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. అర్వపల్లిలోని బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు జూలూరు సురేష్ నూతనంగా ఏర్పాటు చేసిన లక్స్ హెయిర్ స్టైల్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సొంతంగా వ్యాపారం చేసి ఆర్థిక అభివృద్ధి సాధించి సమాజానికి ఆదర్శం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మన్నె రేణుక లక్ష్మినర్సయ్య యాదవ్, జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్, కబడ్డీ అసోషియేషన్ అధ్యక్షుడు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, జిల్లా నాయకులు ఉపేందర్, రామలింగయ్య, సాంస్కృతిక కళాకారుడు మేడిపల్లి వేణు, సురేష్, వెంకన్న, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఓటరు అవగాహన కార్యక్రమం

జాజిరెడ్డిగూడెం 08 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మహిళలకు ఓటర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయబ్ తహసీల్దార్ కంఠమయ్య మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ఓటు ప్రాముఖ్యత గురించి వివరించారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం మల్లేష్, వివోఏలు, మహిళలు పాల్గొన్నారు.

## తుంగతుర్తి




# అమరుల గుర్తింపుకే మేరా దేశ్ మేరా మట్టి

తుంగతుర్తి 08 ప్రభాతవార్త



దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను మరిచిపోకుండా వారి త్యాగాలను స్మరించుకునేందుకు మేరా దేశ్ మేరా మట్టి అనే కార్యక్రమం చేపట్టిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మానాపురం, రావులపల్లి ఎక్స్ రోడ్డు తండా, రావులపల్లి, వెంపటి, దేవునిగుట్ట తండా గ్రామాలలో ఇంటింటికి వెళ్లి మట్టిని సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో దేశం కోసం ప్రాణాలు సైతం లెక్క చేయకుండా శత్రు సైనికులతో పోరాడి వీరమరణం పొందిన వారి త్యాగాలను స్మరించుకునేందుకు బిజెపి పార్టీ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ విధంగా సేకరించిన మట్టిని ఢిల్లీలోని అమరవీరుల స్థూపం వద్ద కలుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అసెంబ్లీ కన్వీనర్ కంచర్ల నర్సింహారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కత్తుల నరేష్, సాయికృష్ణ, నవీన్, వెంకన్న, శ్యామ్, శోభన్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు నమోదుపై అవగాహన కోసం ముగ్గుల పోటీలు

తుంగతుర్తి 08 ప్రభాతవార్త



ఓటు నమోదుతో పాటు ఓటు యొక్క ప్రాముఖ్యత తెలపడంతో పాటు నూతన ఓటర్లను నమోదు చేయడం కోసం ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని తహసీల్దార్ యాదగిరిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమంలో కొత్త ఓటర్స్‌ను మొబలైజేషన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధం లాంటిదని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి సర్టిఫికెట్స్‌తో పాటు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భీమ్‌సింగ్ నాయక్, ఏపిఎం, ఏపిఓ, సిసి, ఎంఎస్ఏ ఇన్‌చార్జి, సిసిఎస్, వివోఏలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం

జాజిరెడ్డిగూడెం 08 ప్రభాతవార్త



జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు జాజిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సాటిక సుధాకర్, చొల్లేటి వెంకటేశ్వర్లును శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు తబిత, ఉపాధ్యాయులు సైదులు, మధుసుదనరావు, ఇందిర, మంజుల, సుగుణ, గ్రామస్తులు సోమయ్య, నసీర్‌గౌడ్, నాగరాజు, మల్లేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంధు కాదు బిఆర్ఎస్ బంధువు: బిజెపి

మర్రిగూడ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

బీసీ బంధు కాదని బిఆర్ఎస్ బంధువు అని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర మీడియా సెల్ కన్వీనర్ పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 54 శాతం ఉన్న బిసిలను ఎన్నికల్లో మోసం చేస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఓట్లు వేయించుకుంటుందే తప్ప ఎలాంటి ఆర్థిక సహాయం అందించడం లేదని ఆయన ఆరోపించారు. గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బిసిలపై మక్కువ లేని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గృహలక్ష్మి, వృత్తిపరంగా బిసిలకు బంధువు అని హడావిడిగా పథకాలు ప్రవేశపెట్టి మాయ మాటలతో రానున్న ఎన్నికల్లో ఓట్లు పొందేందుకే మరోసారి మోసం చేస్తున్నాడని ఆయన విమర్శించారు. జనాభా దామాషా ప్రకారం బిసిలకు



ఎమ్మెల్యే సీట్లు కేటాయించలేదని ఆరోపించారు. అదే 12 శాతం అగ్రవర్ణాలకు 40 సీట్లు ఇచ్చారని విమర్శించారు. ఇది మోసపూరితమని ప్రజలు గ్రహించాలని ఆయన కోరారు. ఎలాంటి ఆర్థిక సహాయం ప్రవేశపెట్టినా అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలకు మాత్రమే పథకాలు అందుతున్నాయన్నారు. ఇటీవల కుల, చేతివృత్తిదారలకు మండలంలోని కొడిచర్ల రవికి బిసి బంధు మంజూరు అయినప్పటికీ అతను బిజెపి కార్యకర్త కావడంతో పథకం రద్దు చేశారని ఆయన విమర్శించారు. బిఆర్ఎస్ తప్ప మరే ఇతర పార్టీలకు పథకాలు ఆమడ దూరంలో ఉన్నాయని ఆయన దుయ్యబట్టారు. ఇందు కోసం రానున్న ఎన్నికల్లో సీఎం కెసిఆర్‌ను గద్దె దించడమే ధ్యేయంగా బిసిలు ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ అధికారులు, పోలీస్ వ్యవస్థ బిఆర్ఎస్ ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తూ రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు గ్యార గోపాల్, మండల కార్యదర్శి మామిడి పరశురామ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లిని రెవిన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

నాంపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త




నాంపల్లి మండలాన్ని రెవిన్యూ డివిజన్ చేసి దేవరకొండ జిల్లాను చేయాలని శుక్రవారం అఖిలపక్షం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. పోలీసుల అక్రమ అరెస్టులను శుక్రవారం దళిత, ప్రజా సంఘాల నాయ కులు ఖండించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లా డుతూ నాంపల్లి మండలాన్ని రెవిన్యూ డివిజన్ కేంద్రం చేయాలన్నారు. కొంత మంది రాజకీయ నాయకుల స్వార్ధ ప్రయోజనాల కోసం నాంపల్లి అభివృద్ధి అత్యధికంగా వెనుకబడి ఉందని, ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వాళ్ల అభిఒప్రాయాన్ని తెలపాలని లేని పక్షంలో వాళ్ల ఇళుల ముట్టడి చేస్తామని హెచ్చరించారు. నాంపల్లి మండలాన్ని రెవిన్యూ డివిజన్ చేసేంత వరకు నిరహార దీక్షలు, రాస్తారోకోలు, ఆమరణ నిరహార దీక్షలకైనా సిద్ధపడతామని ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, గాదెపాక వేలాద్రి, నాంపల్లి సంజీవ, గడ్డం శ్రీనివాస్, కోరే సాయిరాం, పల్లేటి వినోద్‌కుమార్, ఏదుళ్ల కోటి, కోనేటి సాయికుమార్, రజిత, స్రవంతి, మైత్రి వెంకట్, హరికిషోర్, స్వప్న, మానవిక పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

చండూరు,8సెప్టెంబర్,ప్రభాతవార్త:



చండూరు మున్సిపల్ కేంద్రంలో గుండ్రపల్లి రోడ్డులో నాగ కంప్యూటర్ ఆన్‌లైన్ సెంటర్‌ను నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చండూరు పరిసర ప్రాంత ప్రజలు ఆన్‌లైన్ సేవలు వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం ప్రొప్రైటర్ నకిరేకంటి వెంకన్న ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిపి ,కౌన్సిలర్ తోకల వెంకన్న, కౌన్సిలర్ అన్నేపర్తి శేఖర్, పొనుగోడు ఎంపిటిసి పులకరం వెంకన్న, ఆర్ఎంపిల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ నాగిళ్ల నరసింహ, తేలుకుంట్ల జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఏర్పాట్లు పరిశీలించిన ఆర్డీవో

చండూరు,8సెప్టెంబర్,ప్రభాతవార్త:



చండూరు మండల కేంద్రంలో త్వరలో ఏర్పాటు కానున్న ఆర్డీవో కార్యాలయ భవనాన్ని నల్లగొండ ఆర్డీవో రవినాయక్ శుక్రవారం పరిశీలించారు. స్థానిక గుండ్రపల్లి రోడ్‌లో నిరుపయోగంగా ఉన్న స్త్రీశక్తి భవనాన్ని ఆయన పరిశీలించి కార్యాలయ ఏర్పాటుకు అనువైనదిగా గుర్తిం చారు. తక్షణమే భవనం పునరుద్ధరణకు చేయవలసిన మరమ్మత్తులను పూర్తి మౌలిక వసతులు కల్పిస్తూ భవనాన్ని అందుబాటులోకి తేవాలని ఆయన స్థానిక తహసీల్దార్ రవీందర్‌రెడ్డిని ఆదేశించారు. రానున్న 10రోజుల్లో తుది నోటిఫికేషన్ విడుదల అవుతున్న నేపథ్యంలో ఆయన పర్యటించారు. ఆయన వెంట ఎన్నికల డిప్యూటి తహసీల్దార్ దీపక్ ,సిబ్బంది ఉన్నారు.

# రాఘవాపురం యాదవ సంఘానికి కమ్యూనిటి హాల్ మంజూరు

బీబీనగర్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామంలో యాదవ సంఘం భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని హైద్రాబాద్‌లోనో క్యాంపు కార్యాలయంలో శుక్రవారం యాదవ సంఘం ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గుంటిమీది అండాలు అశోక్, యాదవ సంఘం అధ్యక్షులు తెల్సూరి వీరమల్లయ్య, బిఆర్ఎస్‌వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్, మండల నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సుర్వి బసవరాజు, బుయ్య కిషోర్, తెల్సూరి భిక్షపతి, మిర్యాల మహేష్, మాజీ ఉప సర్పంచు దొంతిరెడ్డి సత్తిరెడ్డి, దొంతిరెడ్డి దశరథరెడ్డి, జక్కి నరసింహ, పబ్బతి లక్ష్మయ్య, తెల్సూరి నరసింహ, ఐలయ్య, మల్లేశం, శ్రీను, కిషన్, సురేష్, మల్లేశం, భిక్షపతి, చిన్న మల్లేశం, పెద్ద మల్లేశం, గుంటుమీది సిద్దు తదితరులున్నారు.



మునుగోడు వార్త

# చికిత్స పొందుతూ యువతి మృతి

మర్రిగూడ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని లెంకలపల్లి గ్రామానికి చెందిన కలిమెర రాములు కుమార్తె నందిని(17) ఇంటర్ సెకండియర్ చదువుతుంది. నందిని ఇటీవల తన సోదరుడు తరుణ్‌తో మొబైల్ గురించి గొడవ పడడంతో నందినిని తల్లి ఎలమ్మ మందలించింది. ఈ క్రమంలో నందిని ఇంట్లోనే పురుగుల మందును తాగడంతో గమనించిన తల్లిదండ్రులు నల్లగొండ ప్రభుత వ్ వైద్యశాలకు తరలించారు. కాగా నందిని చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి తండ్రి రాములు ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె. రంగారెడ్డి తెలిపారు.

# మండలంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

మర్రిగూడ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



మండల కేంద్రమైన మర్రిగూడ, చుట్టుపక్కల గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఉట్లు కొట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఉట్లు కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. కృష్ణాష్టమి వేడుకల ప్రాధాన్యతను తెలియజేశారు. మండలం లోని అన్ని గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి. చిన్నారులు వేసిన కృష్ణుడు, గోపికల వేషధారణ ఆకట్టుకుంది. ఉట్లు కొట్టి సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులు కోలాట ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# యాదవుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి

## ...ఎంపిపి పల్లె కళ్యాణి

చండూరు,8సెప్టెంబర్,ప్రభాతవార్త:



యాదవుల ఆర్థికాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వం తగిన కృషి చేస్తుందని ఎంపిపి పల్లె కళ్యాణి అన్నారు. గట్టుప్పల్‌లో 11,కొండాపురంలో 24యూనిట్ల గొర్రెలను శుక్రవారం ఆమె లబ్దిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్దిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరి డాక్టర్ బాలకృష్ణ, కొండపురం సర్పంచ్ బరిగెల యాదమ్మ, బిఆర్ఎస్ నాయకులు వెంకటేష్, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# 10న శ్రీలక్ష్మీనారాయణస్వామి వారి మహాయజ్ఞం

కట్టంగూర్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

స్థానిక శ్రీలక్ష్మీనారాయణ స్వామివారి ఆలయంలో చేపట్టిన స్వామివారి ఏకాదశి వార్షిక మహాయజ్ఞ కార్యక్రమంలో భాగంగా ఆరవ యజ్ఞ కార్యక్రమం 10వతేదీ ఆదివారం ఉదయం ఎనిమిదిన్నర గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఆలయ పూజారి శ్రీరామడుగు శ్రీనివాసశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. యజ్ఞ కార్యక్రమం కచ్చితంగా ఎనిమిదిన్నర గంటలకి యజ్ఞం ప్రారంభం కానుందని, యజ్ఞం మీద కూర్చునేందుకు ఆసక్తిగల భక్తులు ఆలయ కమిటీనీ గాని, తనను గానీ సంప్రదించాలని శ్రీనివాసశర్మ సూచించారు.